జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 105 | హైదరాబాద్, జూన్ 29 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## లాంచ్ కి సిద్ధంగా చంద్రయాన్-3..: సోమనాథ్



నెల్లూరు: భారత్ చేపట్టనున్న మరో ప్రతిష్టాత్మక మూన్ మిషన్ చంద్రయాన్-3 లాంచ్‌కు సిద్ధమైనట్లు ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ తెలిపారు. జూలై 12-19 మధ్య శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి దీనిని ప్రయోగిస్తున్నట్టు సోమనాథ్ వెల్లడించారు. ప్రస్తుతం చంద్రయాన్-3 ని స్పేస్‌క్రాఫ్ట్‌కు పూర్తిగా అనుసంధానం చేసి పరీక్షలను కూడా పూర్తి చేశాం. జూలై 12 నుంచి 19 మధ్య ప్రయోగానికి అవకాశం ఉంది. అన్ని పరీక్షలు పూర్తయిన తర్వాత ఖచ్చితమైన తేదీని ప్రకటిస్తామని సోమనాథ్ తెలిపారు. అలాగే అన్ని పరిస్థితులు అనుకూలిస్తే జూలై 13 మధ్యాహ్నం 2.30 గంటలకు చంద్రయాన్-3 నింగిలోకి వెళ్తుందని ఇస్రో వర్గాలు వెల్లడించాయి.కాగా, చంద్రయాన్-3 మిషన్‌ను అత్యంత బరువైన రాకెట్, జియోసింక్రోనస్ లాంచ్ వెహికల్ మార్క్-III ద్వారా ప్రయోగించనున్నారు. స్వదేశీ ల్యాండర్ మాడ్యూల్, ప్రొపల్షన్ మాడ్యూల్‌తోపాటు చంద్రుడిపైకి దించే రోవర్‌ను పంపుతారు. 2019లో చేపట్టిన చంద్రయాన్-2 మిషన్‌లో చంద్రుడి ఉపరితలంపై రోవర్ క్రాష్ ల్యాండ్ అయ్యింది. ఈ నేపథ్యంలో నాలుగేళ్ల తర్వాత రూ.615 కోట్ల వ్యయంతో చేపడుతున్న చంద్రయాన్-3 మిషన్ ద్వారా చంద్రుడిపై రోవర్‌ను సురక్షితంగా ల్యాండ్ చేయనున్నారు. చంద్రుడి ఉపరితలానికి సంబంధించిన పలు పరిశోధనలు చేపట్టనున్నారు. తద్వారా ఈ ఘనత సాధించిన నాల్గవ దేశంగా భారత్ నిలువనున్నది.

# హైదరాబాద్‌కు ఔటర్ రింగ్ రైల్..

## ప్రాజెక్టు సర్వేకు కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, : తెలంగాణలో మరో భారీ ప్రాజెక్టు చేపట్టేందుకు కేంద్రం మరో అడుగు ముందుకేసింది. ప్రతిష్టాత్మకమైన రీజనల్ రింగ్ రోడ్డుకు అనుబంధంగా ఔటర్ రింగ్ రైల్వే ప్రాజెక్టు తుది సర్వేకు ఆమోదముద్ర వేసింది. బుధవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఔటర్ రింగ్ రైల్వే ప్రాజెక్టు వివరాలు వెల్లడించారు. దీనికోసం కేంద్రం 14 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. ఓవైపు రీజనల్ రింగ్ రోడ్డు, మరోవైపు ఔటర్ రింగ్ రైల్ ప్రాజెక్టు ఈ రెండు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల మూలంగా హైదరాబాద్ నగరంతో పాటు, నగరం చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజ సామాజిక, ఆర్థిక స్థితిగతుల్లో స్పష్టమైన మార్పులు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. (మిగతా 6లో..)



# జగన్నాథ రథోత్సవంలో అపశ్రుతి

## విద్యుదాఘాతంతో ఆరుగురు మృతి



ఉనాకోటి: త్రిపురలోని ఉనాకోటి జిల్లాలో పెను విషాదం చోటుచేసుకుంది. జగన్నాథ రథంపై హైటెన్షన్ విద్యుత్ తీగ తెగిపడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఆరుగురు భక్తులు దుర్మరణం పాలయ్యారు. మృతులలో ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. 15 మంది గాయపడటంతో వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. కుమార్‌ఘాట్ ప్రాంతంలో రథయాత్ర ఊరేగింపు జరుగుతుండగా బుధవారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది.కాగా, ఊరేగింపు సందర్భంగా ఇనుముతో తయారు చేసిన రథాన్ని వందలాది భక్తులు లాగుతుండగా 133 కేవీ ఓవర్‌హెడ్ కేబులు తెగిపడినట్టు పోలీసులు తెలిపారు. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని, విద్యుదాఘాతంతో రథంపై ఉన్న ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందారని తెలిపారు. గాయపడిన 15 మందిని ఆసుపత్రికి తరలించినట్టు చెప్పారు. పలువురి పరిస్థితి ప్రమాదకరంగా ఉందన్నారు.

**సీఎం సంతాపం**

రథయాత్ర సందర్భంగా పలువురు మృతి చెందిన ఘటనపై త్రిపుర ముఖ్యమంత్రి మానిక్ సహా ఒక ట్వీట్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని చెప్పారు.


## కొమురంభీమ్ జిల్లాలో 30న సీఎం పర్యటన..




కాగజ్ నగర్ టౌన్, : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈనెల 30వ తేదీన సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభ ఏర్పాట్లను వర్షంలో సైతం దగ్గరుండి ఎమ్మెల్సీ దండేవిటల్ పర్యవేక్షించారు. రెండు రోజులుగా ఏర్పట్లలో ఏ లోటు పాట్లు లేకుండా పూర్తి చేయాలనే సంకల్పంతో ఉన్నారు. వర్షాన్ని లెక్కచేయకుండా బురదలో సభాస్థలి ప్రాంగణం మొత్తం తిరుగుతూ అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. ఆయన వెంట కుమ్మరం భీం ఆసిఫాబాద్ జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జెడ్పి చైర్ పర్సన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఉన్నారు.

## సీఎం దృష్టికి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం..

### డెక్కన్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి మంత్రి హరీశ్‌రావు హామీ



ఖమ్మం: జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని ముఖ్య మంత్రి కేసీఆర్ దృష్టికి తీసు కెళ్తానని మంత్రి హరీశ్‌రావు హామీ ఇచ్చారు. ఈ మేరకు డెక్కన్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు బొల్లోజు రవి, ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, కోశాధికారి చిలుకూరి అయ్యప్ప, డైరెక్టర్లు రామకృష్ణ, జి.ప్రతాప్‌రెడ్డి, ప్రతినిధులు కె.విక్రమ్‌రెడ్డి, గౌటే దేవేందర్, ప్రతిభాదేవి, సురేశ్‌బాబు, ప్రేమ్‌కుమార్, భుజేందర్ తదితరులు మంత్రి హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల విషయంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిన ప్రాధాన్యాన్ని వినతిపత్రంలో వివరించారు.ఖమ్మం జిల్లా జర్నలిస్టుల స్థలాల కోసం కేబినెట్ ప్రత్యేకంగా నిర్ణయం తీసుకుని, 23 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని మంత్రి దృష్టికి జర్నలిస్టులు తీసుకొచ్చారు. ఇప్పటికే అనేకచోట్ల జర్నలిస్టులకు ఏంతో మేలు జరిగిందన్నారు. దీంతోపాటు ఇతర జిల్లాల్లోనూ మంత్రులు, ఎమ్మెల్యేలు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై నిర్ణయాలు తీసుకోవడంతో పాటు కొన్నిచోట్ల ఇప్పటికే స్థలాలను అందించారని ప్రతినిధులు మెమొరాండంలో పేర్కొన్నారు. కానీ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న హైదరాబాద్ సిటీ, రాష్ట్ర స్థాయి జర్నలిస్టులకు మాత్రం ఇళ్ల స్థలాల కేటాయింపు పూర్తి స్థాయిలో జరగలేదన్నారు. (మిగతా 6లో..)



## నేడు బోనకల్ లో గణేష్ జ్ఞాపకార్ధంగా ఉచిత వైద్య శిబిరం




బోనకల్ జూన్ 28 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్ నందు బానోత్ గణేష్ జ్ఞాపకార్ధంగా ది. 29/06/23 న గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించుచున్నారు. ఈ శిబిరాన్ని అనుభవం గల వైద్యులచే అన్ని రకాల పరీక్షలు నిర్వహించబడును. గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో నిర్వహించే పరీక్షలు చాతి పరీక్షలు, నోటి పరీక్షలు, గర్భాశయ పరీక్షలు, బీ పి, షుగర్ గల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయబడును. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని బోనకల్ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని వారు కోరారు.

## బీసీలకు బీసీ బందు రూ10 లక్షలు అమలు చేయాలి

**బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్**




అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి , జూన్ 28, ప్రజాపాలన : బీసీలకు బీసీ బందు రూ10 లక్షలు అమలు చేయాలని, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ మాట్లాడుతూ బీసీలు 136 కులాలు ఉన్నాయని, అందులో నుండి కేవలం15 కులాలకు మాత్రమే రూ1లక్ష ఇవ్వడం సిగ్గుచేటు అని, మిగతా కులాల సంగతి ఏమిటని ప్రశ్నించారు. తప్పకుండా బీసీ బందు రూ 10 లక్షలు బీసీ కార్పొరేషన్ ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధును స్వాగతిస్తున్నామని అన్నారు. బీసీలకు అందవల్సిన పథకాలు చేరకపోవడంతో వారు ఆర్థికంగా వెనకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు బీసీ బందు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలపై చిన్నచూపు చూస్తున్న వివక్షకు నిరసనగా రాబోయే కాలములో బీసీలంతా ఏకమై ప్రభుత్వంపై ఉద్యమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి పటేల్, చాపిడి సురేష్, శంకర్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లుల చెల్లింపుపై మోసపూరిత ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లను నమ్మవద్దు: సిఎండి జి.రఘుమారెడ్డి

హైదరాబాద్ 28 జూన్ ప్రజాపాలన: పెండింగ్ లో ఉన్న విద్యుత్ వినియోగ బిల్లుల వసూళ్ల ముసుగులో కొందరు వ్యక్తులు మోసాలకు పాలు పడుతున్నారని చెప్పారు. 8900087108 లేదా ఇతర నంబర్ ల ద్వారా కాల్ చేసి విద్యుత్ వినియోగదారులకు మోసపూరిత సందేశాలు పంపుతున్నట్లు సంస్థ దృష్టికి వచ్చిందన్నారు. వినియోగ బిల్లు చెల్లింపు పెండింగ్ లో ఉందని, వెంటనే బిల్లు చెల్లించని యెడల రాత్రిపూట విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. అంతే కాకుండా బ్యాంకు ఖాతా, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డు వివరాలను సేకరించి, వినియోగదారుల ఖాతాల నుంచి అక్రమంగా మొత్తాలను విత్ డ్రా చేస్తున్నారని మీ దృష్టికి వచ్చిందని అన్నారు. ఇలాంటి మోసపూరిత ఫోన్ కాల్స్ కు వ్యక్తి గత వివరాలు తెలపకూడదని వినియోగదారులను హెచ్చరించారు. ఈ విషయంలో, TSSPDCL ఉద్యోగులు చెల్లింపు రసీదు బిల్లు మినహా బ్యాంక్ ఖాతా / డెబిట్ కార్డ్ / క్రెడిట్ కార్డ్ వివరాలను ఎప్పుడూ సేకరించదని తెలిపారు. మరియు బిల్లుల చెల్లింపు కోసం కంపెనీ ఎలాంటి వెబ్ సైట్ లింక్‌లను మెసేజ్ ద్వారా పంపదన గుర్తు చేశారు. విద్యుత్ బిల్లుల ద్వారా ప్రస్తుత నెల బిల్లులు, బకాయిల వివరాలను కంపెనీ వినియోగదారులకు తెలియజేస్తోంది. వినియోగదారులు కంపెనీ వెబ్ సైట్ www.tssouthernpower.com లేదా TSSPDCL మొబైల్ యాప్ ద్వారా ప్రస్తుత వినియోగ బిల్లులు మరియు బకాయిల సమాచారాన్ని కూడా తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. బిల్లు చెల్లింపులకు సంబంధించిన ఏవైనా ఫిర్యాదుల విషయంలో, వినియోగదారులు తమ ఫిర్యాదులను ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చు మరియు వారి ఫిర్యాదుల పరిష్కారం కోసం సెక్షన్ అధికారి (ఎ.ఇ)ని సంప్రదించవచ్చు. కంపెనీ రాత్రిపూట/అర్ధరాత్రి విద్యుత్ సరఫరాను నిలిపివేయదు. బ్యాంకు ఖాతా/క్రెడిట్ కార్డ్/డెబిట్ కార్డ్ వివరాలను పంచుకోవద్దని, విద్యుత్ బిల్లుల చెల్లింపు కోసం అనుమానాస్పద లింక్‌లను అనుసరించవద్దని వినియోగదారులను చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జి రఘుమారెడ్డి విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద చర్యలు ఏవైనా ఉంటే వాటిపై వినియోగదారులు తమ ఫిర్యాదులను పోలీసు శాఖలో నమోదు చేసుకోవచ్చునని ఈ సందర్భంగా తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి మాయ మాటలు ప్రజల నమ్మరు

**బి ఆర్ ఎస్ సెల్ అధ్యక్షులు ఎలుకపెల్లి రవీందర్**



సైదాపూర్/ ప్రజా పాలన : జూన్ 28 కరీంనగర్ జిల్లా: సైదాపూర్ మండలం గుండ్లపల్లి గ్రామంలో నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పర్యటన సందర్భంగా టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష్మి కాంతారావు మరియు సతీష్ బాబు గారి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను తన హయాంలో జరిగిందంటూ అబద్ధపు ప్రచారం చేస్తున్నరు ప్రజలను మోసపూరిత మాటలతో అమ్మన గుర్తి లోని చెరువులో ఉన్న బావి లక్ష్మీకాంతరావు మంజూరు చేసినప్పటికీ దానికి పైప్లైన్ మోటారు ఎమ్మెల్యే సతీష్ బాబు మంజూరి ఇచ్చారు అలాగే స్కూల్ బిల్డింగు వాటర్ ట్యాంక్ గ్రామంలోని సిసి రోడ్లు గ్రామంలో జరిగే ప్రతి అభివృద్ధి సతీష్ బాబు గారి హయాంలో జరిగిందని గుండ్లపల్లినీ ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసి గ్రామానికి ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు అన్నారు. నూతన గ్రామపంచాయతీకి ఎంతగానో కృషి చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప పనులను కాంగ్రెస్ అభివృద్ధి ఏమి లేదని వాళ్లు మాయమాటలు తప్పు తప్పుడు ప్రచారం లు మేము చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు ఇలాంటి సంఘటనలో ఇంకోసారి పునరావృతం అయితే నాయకులను గ్రామాల్లో తిరగనివ్వం తప్పుదోవ పట్టిస్తున్న వారిని హెచ్చరించిన ఎస్సీ సెల్ అధ్యక్షులు రవీందర్ కాంగ్రెస్ నాయకులు ఇలాంటి అసత్యపు ప్రచారాన్ని మానుకోవాలని గ్రామ శాఖ తరపున ఖండిస్తున్నాం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్నారు పేదలకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్,మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా,కెసిఆర్ కిట్టు ప్రతిపక్ష నాయకులు కూడా సంక్షేమ పథకలకోసం ఎదురు చూడడం గమనార్హం కేసిఆర్ పథకాలు అందని ఊరు లేదు హుస్నాబాద్ నియోజకవర్గం లో గత 50 సంవత్సరాల నుండి జరగని అభివృద్ధి ఈ తొమ్మిది సంవత్సరాలలో అభివృద్ధి జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి గ్రామ శాఖ అమ్మను గుర్తు గ్రామ శాఖ అధ్యక్షులు ఈదులకంటి సంపత్ మరియు గోనెల శ్రీనివాస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రవీందర్ సర్జన బిక్షపతి వేముల రాజయ్య కదిరి స్వామి లంకదాసరి సమ్మయ అంద సామి సుధాకర్ కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 102వ జయంతి వేడుకలు



సైదాపూర్/ ప్రజాపాలన :జూన్ 28భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పాములపర్తి వెంకట నరసింహారావు 102వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ తో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఉంటూ సాధించి హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేయాలని అన్నారు అనంతరం వారు మాజీ ప్రధాని పివి నరసింహారావు 102వ జయంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన వంగర కు తరలి వెళ్లిన మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్, వెన్నెంపెల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ సారాబుడ్ల రాజిరెడ్డి, దొంత సుధాకర్, వైస్ ఎంపీపీ మాజీ కొత్త మల్లారెడ్డి, మండల కొమురయ్య, సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు అనగోని శ్రీనివాస్, ఏర్రల శ్రీనివాస్, చల్లూరి రవీందర్, దాసరి సందీప్, తదితరు తరలి వెళ్లారు

## జులై మూడవ వారంలో ఛలో హైదరాబాద్ సభ విజయవంతం కోసం చేవెళ్ల ముఖ్య కార్యకర్తల సమావేశం



చేవెళ్ల :(ప్రజాపాలన) శంకర్ పల్లి చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం శంకర్ పల్లి మండల కేంద్రం లో మణి గార్డెన్ ఫంక్షనల్ లో శంకర్ పల్లి మండల ఇంచార్జి కాడిగల్ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న శ్రీ మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ..... జులై నెలలో జరిగే ఛలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని ఈ సభ ద్వారా రాష్ట్రానికి కేంద్రానికి దిమ్మ తిరగాలని మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుండి గడప గడప కు మాదిగ బిడ్డలు రావాలని పిలుపనిచ్చారు. ఎస్సీ వర్గీకరణ విషయం లో రాష్ట్రం లో బి ఆర్ ఎస్ పార్టీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలూ విఫలమయ్యాయని అన్నారు. అధికారంలో కి వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పి దళితులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఎస్ సి వర్గీకరణ జరపకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ది చెబుతామని అన్నారు,వృద్దులు, వితంతువులు,వికలాంగులకు పించన్లు పెంచిన ఘనత ఎమ్మార్పీఎస్ దాని గుర్తు చేశారు. అలాగే అనాధ పిల్లల సంరక్షణ చూసుకుంటానని చెప్పి అనాదలను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చేవెళ్ల నియోజకవర్గ నాయకులు ప్రవీణ్ కుమార్ మాదిగ. రంగారెడ్డి జిల్లా కన్వీనర్ నరసింహ కో కన్వీనర్ కృష్ణ ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ బాబు శంకర్పల్లి మండల ప్రధాన కార్యదర్శి శివ శంకర్ మాదిగ. %మీస్రా% నాయకులు వంశీ. మనోజ్. శ్రీకాంత్. సీనియర్ నాయకులు లక్ష్మయ్య. పెంటయ్య. రాంచందర్. శ్రీనివాస్. జనార్ధన్. గణేష్. సతీష్ చేవెళ్ల నియోజవర్గ నాయకులు పాల్గోన్నారు.

## హరితహారం లక్ష్యాలను పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూన్ 28, ప్రజాపాలన :2023-24 సంవత్సరానికి గాను తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, జిల్లా అటవీ శాఖ అధికారి శివశిష్ సింగ్తో కలిసి జిల్లా గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖలు, పురపాలక సంఘాలు, పరిశ్రమలు, సింగరేణి సంస్థ అధికారులతో తెలంగాణకు హరితహారం లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు స్వచ్ఛమైన వాయువుతో పాటు సమతుల్య వాతావరణం అందించి ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పూర్తి చేయాలని, 2023-24 సంవత్సరానికి గాను జిల్లాకు 44 లక్షల మొక్కలు నాటడం లక్ష్యాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. కోతులు, వన్యప్రాణుల కోసం అటవీ ప్రాంతంలో అనేక రకాల పండ్ల జాతి మొక్కలు పెంచడం ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో శాఖల వారిగా కేటాయించిన లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా సాధించాలని, ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని 4 రోజుల్లో పూర్తి చేయాలని, జిల్లా వ్యాప్తంగా శాఖలకు కేటాయించిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారం లోగా పూర్తి చేయాలని, ప్రతి రోజు నివేదికను అందించాలని, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని తెలిపారు. పంచాయతీరాజ్, రాష్ట్రీయ రహదారుల ఇరుప్రక్కలా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, డి.ఎఫ్.ఓ., మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సింగరేణి సంస్థ అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, ఈ.జి.ఎస్. ఎ.పి.ఓ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీగా పదోన్నతి పొందిన సూర్యదేవర వెంకటేశ్వరావును సన్మానించిన సిరిపురం గ్రామ ప్రజలు



మధిర రూరల్ జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధిమండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన సూర్యదేవర వెంకటేశ్వరరావు సిఐగా విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం 141 మంది సీఐలకు పదోన్నతి కల్పించి డిఎస్పీలుగా ప్రమోషన్ ఇవ్వటంతో ఈరోజు సిరిపురం గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల కన్వీనర్ చావా వేణుబాబు సర్పంచ్ పెద్ద బుచ్చయ్య, నల్లమల్ల సూర్యం, గుర్రాల పెద్ద సైదిరెడ్డి, సాదినేని వెంకటేశ్వరరావు నంబూరు శ్రీనివాసరావు పూజారి అవదానల రామకృష్ణ, పట్టాభి, నల్లమల శ్రీనివాసరావు కోటేశ్వరరావు బుజ్జి బాబు పెయింటర్ భాస్కర్ ఇతరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో మెరిసిన కన్నాపూర్ విద్యార్థినులు





శంకరపట్నం జూన్ 28 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కన్నాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో ఆస్మిన్, హాస్యశ్రీ రజతం, ఐశ్వర్య కంచు పతకాలను సాధించారు. ఈ సందర్భంగా బుధవారం జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థినిలను, ఉపాధ్యాయులను, పిఇటి, కోచ్ సంపత్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం వెంకటరమణ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంటా మహిపాల్, చౌడమల్ల వీరాస్వామి, ఎస్.ఎం.సి చైర్మన్ శ్రీనివాస్, మండల బిఆర్ ఎస్ నాయకులు సతీష్ రెడ్డి, శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేయాలి




మంచిర్యాల బ్యూరో, జూన్ 28, ప్రజాపాలన:రెండు సంవత్సరాల క్రితం ముఖ్య మంత్రి కేసీఆర్ బీసీ బందు అమలు చేస్తా అని చెప్పి అసెంబ్లీ సాక్షిగా మాట ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని ఐబిచౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ , కో కన్వీనర్ సంగం లక్ష్మణ్ లు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 56% బీసీ జనాభా ఉంటే రాష్ట్రంలో బీసీ ఓటర్ల శాతం 54.75% ఉంటుందని, ఏ పార్టీ అధికారంలోకి రావాలన్న అది బీసీల ఓటర్ల లోనే సాధ్యమని అన్నారు. బిసిల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కేసిఆర్ రెండు సంవత్సరాల క్రితం బీసీ బందు అమలు చేస్తా అని అసెంబ్లీ సాక్షిగా మాట ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న దాని కార్యకరణ లేకపోవడం అంటే పూర్తిగా బీసీలను మభ్యపెట్టడమే అవుతుందని వారు మండిపడ్డారు. రాష్ట్రంలో 130 కులాలు బీసీలు ఉంటే 125 కులాలు విద్య , ఉద్యోగం , ఆర్థికంగా, రాజకీయ రంగంలో అత్యంత వెనుకబడి ఉన్నారని తెలిపారు. మరి కొన్ని కులాలు సామాజిక వివక్షకు గురైన సంచార జాతుల పరిస్థితులు అత్యంత దయనీయస్థితిలలో ఉన్నయని తెలిపారు. ఈ కులాలు అభివృద్ధి చెందాలన్న ఆత్మగౌరవంతో జీవించాలంటే బీసీ బందును అమలు చేసి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు గజెల్లీ వెంకన్న , నల్ల రవి , సంగేపు ఎల్లన్న , రాస మల్ల కుమార్, చంద్రగిరి చంద్రమౌళి ,శ్రీపతి రాములు ,కీర్తి బిక్షపతి ,చొప్పరి రామస్వామి , బివోజి భాస్కరాచారి, కాగితాల సత్యనారాయణ , శ్రీనివాస్ , అనసూరి శ్రీనివాస్ ,అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వలలో ఈనెల 30న పౌర హక్కుల దినోత్సవం




శంకరపట్నం జూన్ 28 ప్రజాపాలన రిపోర్టర్: కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కల్వల గ్రామంలో ఈనెల 30న సివిల్ డే రైట్స్ డే నిర్వహించనున్నట్లు శంకరపట్నం తహసిల్దార్ గూడూరి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంటరానితనం, అస్పృశ్యత, అసమానత, అనే అంశాలపై అవగాహన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు, గ్రామ ప్రజలు హాజరుకావాలని తెలియజేసారు.

## ముఖ్యమంత్రి సారూ.. జిల్లాలోని సమస్యలు పరిష్కరించండి

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్



అసిఫాబాద్ జిల్లా , జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిది) : ఈనెల 30న ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి , జిల్లాలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దినకర్ మాట్లాడుతూ జోడేఘాట్ కు వచ్చిన ముఖ్యమంత్రి జిల్లాలో యూనివర్సిటీ మంజూరు చేస్తానని చెప్పి నేటికీ అమలుకు నోచుకోలేదని గుర్తు చేశారు. వెంటనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో నేటికీ చాలా గ్రామాలలో రోడ్డు సౌకర్యం లేక వర్షాకాలంలో ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఉందన్నారు. అంతేకాక జిల్లా కేంద్రానికి కూతవేటు దూరములో ఉన్న గుండి వాగు వంతెన 20 సం,ల నుండి నిర్మాణ దశలోనే ఉందని, గుండి వాగు వంతెను వెంటనే పూర్తి చేయాలని, పోడు రైతులకు ఎలాంటి షరతులు లేకుండా పోడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని, జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని, గృహ లక్ష్మీ పథకం డబ్బులు రూ 10 లక్షలు పెంచాలని డిమాండ్ చేశారు. దళితులందరికీ మూడు ఎకరాల భూమి, దళిత బంధు ఇవ్వాలని, అద్దె భవనాల్లో ఉన్న వసతి గృహాలకు సొంతభవనాలు మంజూరు చేయాలని, ఆశ్రమ బాలికల పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని సీఎంను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు టీకానంద్, నిఖిల్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నితిన్,లు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ ఏర్పాటులో దేవుడు వరమిచ్చినా పూజారులు కరుణించడం లేదు



శంకరపట్నం జూన్ 28 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో కొద్ది నెలల క్రితం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల మీదుగా ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు భూమి పూజ నిర్వహించారు. ప్రతిరోజు మార్నింగ్ వాక్ చేసే యువకులు వ్యాయామం చేసుకోవడానికి సరైన సదుపాయాలు లేవని తెలియడంతో ఎమ్మెల్యే ఓపెన్ జిమ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. భూమి పూజ జరిగినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదని, దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించనట్టుగా స్థానిక ప్రజాప్రతినిధులే మినీ జిమ్ ఏర్పాటులో అలసత్వం చేస్తున్నారని యువకులు, గ్రామస్తులు, క్రీడాకారులు, మార్నింగ్ వాక్ అసోసియేషన్ సభ్యులు ఆరోపించారు.

# గల్లీ నాయకుడు అయిన నీకు రాష్ట్ర నాయకుడు గురించి ఏం తెలుసు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర రూరల్ జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి : మధిర చుట్టు తిరిగే నీవు ఎక్కడ.. రాష్ట్ర మొత్తం తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న భట్టి విక్రమార్క ఎక్కడ మధిర నియోజకవర్గ ప్రజలు మూడుసార్లు చీకొట్టి ఓడించారు నిన్ను భట్టి విక్రమార్కను విమర్శించే స్థాయా నిది సూరంసెట్టి కిషోర్ పేర్కొన్నారు చిలుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక నాయకుడు ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే ఎక్కడ తిరుగుతున్నాడు, ఏం చేస్తున్నాడు అని మాట్లాడినాడు.. నాయనా మా నాయకుడు నీలాగా మరియు మీ నాయకుడు లాగా మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టే నాయకుడు కాదు, మా నాయకుడు రాష్ట్ర నాయకుడు అసెంబ్లీ సమావేశాల్లో కూడా ప్రశ్నించగల దమ్మున్న నాయకుడు.. నీలాగా ఒక జిల్లాకు నిన్ను జిల్లా పరిషత్ చైర్మన్ చేస్తే మధిర చుట్టూ మాత్రమే తిరుగుతూ గల్లిలో పిల్లిలా తిరుగుతున్నవు, మిగతా నాలుగు నియోజకవర్గాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ అనే వాడిని ప్రజలు మర్చిపోయారు, నీవు జడ్పీ చైర్మన్ ఒక మధిర నియోజకవర్గానికేనా లేక జిల్లా మొత్తానికినా..? మా నాయకుడు తెలంగాణ రాష్ట్ర శాసనసభ పక్ష నేత అసెంబ్లీలో ప్రశ్నించేది మా నాయకుడే, రాష్ట్రంలో మండుటెండను సైతం లెక్కచేయకుండా అలాగే గాలి వాన సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నది మా నాయకుడు భట్టి విక్రమార్క గారు నీవా ఆయన గురించి మాట్లాడేది ని స్థాయి ఎంత, బుద్దుండాలి నాలుగు సంవత్సరాలుగా మధిర పట్టణంలో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను కనీసం పునాదుల నుంచి పైకి లేపలేని వాడివి నీవు. ఏ సమస్యల మీద పోరాడుతున్నావని అనుకోవాలి లిభట్టి విక్రమార్క గారులి ప్రజల్ని సమస్యలను ప్రశ్నించగలడనే అసెంబ్లీకి పంపిస్తున్నారు.. నీకు చేతకాదని నిన్ను ప్రజలు 3 సార్లు ఛీ కొట్టారు. ఏప్పటికైనా మధిర నియోజకవర్గ నుంచి గెలిచేది భట్టి విక్రమార్కనే. ఒకవేళ నీకు భట్టి విక్రమార్క గారు కనబడట్లేదని తెలిస్తే రేపు రెండో తారీకు ఖమ్మం లో జరగబోయే భట్టి విక్రమార్క గారి పాదయాత్ర ముగింపు భారీ బహిరంగ సభకు వచ్చి చూడు తెలుస్తుంది ప్రజలు ఎవరిని ఆదరిస్తున్నారు అని. మధిర చుట్టు తిరిగే నీవు ఎక్కడ.. రాష్ట్ర మొత్తం తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న భట్టి విక్రమార్క ఎక్కడ...నువ్వు భట్టి విక్రమార్క గురించి మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఆచితూచి మాట్లాడాలి. స్టేజి దొరికింది కదా మైకు పట్టుకొని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే అది నీకే నష్టం గుర్తుంచుకో. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ లికోన ధని కుమార్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లిదారా బాలరాజులి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి బీసీ సెల్ మండల అధ్యక్షులు లిచిలువేరు బుచ్చి రామయ్యలి సీనియర్ కాంగ్రెస్ నాయకులు లికర్నాటి రామారావు నిడమానూరి వంశీలి సైదల్లిపురం సర్పంచ్ లిపులి బండ్ల చిట్టిబాబు. తంబళ్ల ఏడుకొండలు, రెంటపల్లి శ్రీనివాసరావు, కంచర్ల శాంతయ్య, బండారి శ్రీనివాస్. సాకి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## క్రీడారంగంలో గెలుపు ఓటములు సహజం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి క్రీడారంగంలో గెలు గెలుపు ఓటమిములు సహజమని క్రీడలను రాజకీయం కోసం పెట్టడం లేదని ప్రతి సంవత్సరం పీఎం సంవత్సరం ద్వారా అనేక సంక్షేమలు ప్రజాసేవ కార్యక్రమాలు చేస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ మహేందర్ రెడ్డి ప్రసంగించారు. బుధవారం తాండూర్ లో బైక్ ర్యాలీ ముగింపు సందర్భంగా పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్సీ తనయుడు రినేష్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో క్రీడారంగంలో ఓడిపోయిన వారు తప్పకుండా గెలుస్తారని వారి జీవితాలు బాగుంటాయని ఆయన అన్నారు త్వరలోనే జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తానని ఈ కార్యక్రమంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారు ఉపాధికి మార్గం చూపిస్తానని అదేవిధంగా మత్తు పానీయాలను వదులుకోవాలని తెలిపారు మత్తు పదార్థులకు బానిసయి జీవితలను నాశనం చేసుకోవద్దని మద్యపానం అపాయం అని అన్నారు. దొంగతనాలు పాపాలు చేసేవారు పూజలు చేస్తే అవి చెల్లవని దేవుడు కూడా క్షమించాడని ఆయన అన్నారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల ద్వారా వివిధ కార్యక్రమాలను చేసి మంచి పేరును తీసుకురావడం మంచిదని అన్నారు. క్రీడ రంగంలో అదెత్తిక రంగంలో వివిధ రంగాలలో పిఎంఆర్ సంస్థలు ప్రజలకు సేవలు అందించడం విషయమని అన్నారు. తాండూరులో గంలో యువత ముందంజలో ఉందని క్రికెట్లో కూడా ముందంజలో ఉందని ఆయన అన్నారు. మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమళ మాట్లాడుతూ రినేష్ రెడ్డికి ప్రజాసేవ చేయడంలో ఆసక్తి ఉందని ఫుల్ క్రీడరంగంలో ముందంజలో ఉన్నారని వీటిలోడటం ఆరోగ్యం కలిగిస్తుందని ఆమె అన్నారు. మాజీ డిసిసిబి చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాజకీయ రంగంలోకి రావాలని ఈడ రంగంలో లాగానే రాజకీయంలో మంచి పేరు ప్రత్యక్షత తెచ్చుకోవాలని గెలుపు సహజమేనని ఆయన అన్నారు. కార్యక్రమంలో తాండూర్ డాక్టర్ సంపత్ టిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ రావు పురవి గౌడ్ , రావు ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు విలేము గ్రౌండ్ నుండి గ్రౌండ్ వివిధ మార్గాలలో జూనియర్ కాలేజ్ మైదానికి ర్యాలీగా బైకులపై వచ్చారు ఊరేగింపుగా ర్యాలీ జరిగింది. ఆటపాటలతో ర్యాలీ జరిగింది.

## గురక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతం



బోనకల్ జూన్ 28 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో బుధవారం గురక , జబ్బవాపు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతం చేశారు. సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఆధ్వర్యంలో గ్రామంలోని ఆవులు , గేదెలు కు గురక , జబ్బవాపు వ్యాధి టీకాలు డాక్టర్ వై అన్వేష్ సమక్షంలో పశు వైద్య సిబ్బంది కలిసి గ్రామం అంతయు వ్యాక్సినేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది. నాగేంద్ర కుమార్, చిన్నయ్య, శ్రీకాంత్, గోపాలు మిత్రులు అశోక్, నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రాజుల దేవరపాడు లో మండల కాంగ్రెస్ సమావేశం..



ఎర్రుపాలెం జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): మండల పరిధిలోని రాజుల దేవరపాడు గ్రామంలో మండల కాంగ్రెస్ కమిటీ కలిసిన మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డి నాయకులు .ఈనెల రెండవ తేదీన ఖమ్మంలో బట్టి మార్క్ పీపుల్స్ మార్చి పాదయాత్ర ముగింపు సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు పార్టీలు చేరే సందర్భంగా బుధవారం పలు అంశాలను చర్చించారు. పార్టీ బలోపేతం కోసం అన్ని గ్రామాలు నాయకులు ప్రజానీకం ఏకతాటిపై నడిపించే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర అయిలూరి వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండారి నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, నాయకులు అనుమల వెంకటకృష్ణారెడ్డి, లక్కిరెడ్డి నర్సిరెడ్డి ,తలపరెడ్డి నాగిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గంట వెంకటేశ్వరరావు, కుడుముల జాన్ రెడ్డి, బుర్ర నారాయణ, కొత్తపల్లి ప్రశాంత్ పోతరాజు, వెంకటేశ్వర్లు గుర్రాల అంకాల రెడ్డి, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన.. లింగాల కమల రాజు



ఎర్రుపాలెం జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి ):మండలంలోని చిన్న తిరుపతిగా పేరుగాంచిన జామలాపురం గ్రామం నందు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని సీసీ రోడ్లకు, నిర్మించిన రహదారులను బుధవారం ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఖమ్మం కలెక్టరేట్ ప్రారంభోత్సవ సందర్భంగా భారీ బహిరంగ సభలో ప్రకటించిన విధంగా ప్రతి గ్రామపంచాయతీకి ఎస్టిఎఫ్ ఫండు 10 లక్షల రూపాయలు మంజూరు చేయటం జరిగింది. ఈ పది లక్షల రూపాయలను అంచనా గల సిసి రోడ్లు గాను స్థానిక గ్రామ సర్పంచ్ మూల్పూరి. శైలజ ,ఎంపీపీ దేవరకొండ శిరీష, కమల్ రాజు చేతుల మీదుగా బుధవారం జామలా పురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఎదురుగా గల సీసీరోడ్డు నిర్మాణం రహదారినీ ప్రారంభించారు. కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని ఆనందం వ్యక్తపరిచారు. అదే గ్రామంలో అస్వస్థతో ఉన్న భూక్య బాలాజీని పరామర్శించారు.కార్యక్రమంలో మార్కెట్ వ్యవసాయ మాజీచైర్మన్ చావా రామకృష్ణ,మండల అధ్యక్షుడు పంబిసాంబశివరావు ,కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు ,రేమిడి చర్ల సర్పంచి చెన్నం రాజు పోతరాజు, మహిళా మండలి అధ్యక్షురాలు పులి శిరీష, దేవరకొండ రవి ,వివిధ హెూదాలో ఉన్న నాయకులు అభిమానులు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు .




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 29, జూన్ 2023

## తిన్నింటి వాసాలు లెక్కవెడ్తురా..?

తెలంగాణ గడ్డ ఉత్పత్తి చేసిన చాలామంది విద్యార్థులు, యువకులు, మేధావులు ఉద్యమ కాలంలో సమరశీల పాత్రను పోషించారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు స్ఫూర్తిగా జన బాహుళ్యాలను కదిలించే ప్రయత్నంలో భాగంగా భువనగిరి, సూర్యాపేట, వరంగల్ డిక్లరేషన్ విజయవంతమయ్యాయి. నాటి పాలక పార్టీ తెలంగాణ వాదులను అన్నలుగా ముద్రవేసి దాడులు చేసింది. ఎన్‌కౌంటర్ల పేరిట కాల్చి చంపింది. విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని ఎందరివో జీవిత ఆశయాలను నాశనం చేసింది. అయినా తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి సాధించుకున్నాం. సాధించుకున్న రాష్ట్రంలో పదవులు అనుభవించి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు.నాటి తెలంగాణ ఉద్యమంలో భూపతి కృష్ణమూర్తి, జనార్దన్‌రావు, సీతారామారావు, పాపిరెడ్డి, వెంకట నారాయణ, వామపక్ష భావజాలం గల విద్యార్థులు సంగని మల్లేశ్వర్ (నేను), వీరన్న, సుదర్శన్, బ్రహ్మం తదితరులు ముందున్నారు. తెలంగాణకు జరుగుతు న్న అన్యాయాన్ని ఎత్తిచూపుతూ చావో రేవో అన్న రీతిలో ముందుకు సాగారు. అయితే ప్రభు త్వం తెలంగాణ ఉద్యమం వెనుక మావోయిస్టు పార్టీ ఉందన్న కారణంతో అణచివేయజూసింది. ఆ సమయంలో పోలీసులు అర్ధరాత్రి నన్ను ఎత్తుకెల్లితే నీతిమాలిన ‘పాపి’ తెలంగాణ జెండా కింద పడేసి ‘తెలంగాణ వద్దు..గీ ఉద్యమం వద్దు’ అంటూ పారిపోయాడు. 2001లో కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావంతో తెలంగాణ ఉద్యమం మళ్లీ ఊపందుకున్నది.కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమంలో పాల్గొని సాధించుకున్న తెలంగాణలో కొందరు ప్రథమ ప్రాధాన్యంలో పదవులు పొందారు. రాష్ట్రంలో ఎందరో అకడమిక్ పరంగా, అపార అనుభవజ్ఞులు, నిష్ణాతులు ఉన్నప్పటికీ, ఉన్నత విద్యా మండలి తొట్ట తొలి చైర్మన్‌గా ప్రొఫెసర్ పాపిరెడ్డికి అవకాశం ఇచ్చారు. రెండుసార్లు పదవిని అనుభవించి, మూడవ టర్మ్ కొనసాగుతుండగా కోర్టు జోక్యంతో పదవిని కోల్పోయిన పాపిరెడ్డి ఇప్పుడు చౌకబారు విమర్శలకు పాల్పడటం తిన్నింటి వాసాలు లెక్కబెట్టినట్టున్నది. తొలివరసలోనే పదవులు పొంది, తాము పొందిన మేలును మర్చిపోయి, మాకేం వచ్చిందని విమర్శలకు పాల్పడటం వారి అనైతికతను తెలియజేస్తున్నది. ఇప్పుడు ప్రతిపక్షాల పంచన చేరి ప్రభుత్వం పైనే విమర్శలకు తెగబడటం ఆయన బరితెగింపునకు నిదర్శనం. ఇలాంటి వారిని ప్రజల ముందు దోషిగా నిలబెట్టాల్సిన ఎంతైనా అవసరం ఉన్నది. రాష్ట్రంలో ఉన్నత విద్య తోడ్పాటులో ఆయన చేసిన నిర్వాకం జగమెరిగిన సత్యమే. అసలు పని మీద శ్రద్ధ లేకుండా, కొసరు పని మీదనే ఆసక్తి చూపించి పక్కదారి పట్టాడని మొదటి నుంచి విమర్శలున్నాయి. హైదరాబాద్ ఫ్రీ జోన్ అంటూ సుప్రీంకోర్టు తీర్పునివ్వడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రగిలించింది. ఆ సమయంలో సబ్బండ వర్గాలను కలుపుకొని ఐక్యంచేసే, రాజకీయ పార్టీలతో సం బంధం లేని వ్యక్తులు ఉండాలని అనుకున్నాం. అలా కేసీఆర్ సూచన మేరకు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) కన్వీనర్‌గా ఆచార్య ఎం.కోదండరాంను నియమించుకున్నాం.ఉమ్మడి వరంగల్ జిల్లాలో, కాకతీయ యూనివర్సిటీ ఉన్నందున ఇక్కడకూడా విద్యావంతుడు కన్వీనర్‌గా బీసీలను కాదని, విరుద్ధంగా తుమ్మల ‘పాపి’ రెడ్డి అయినందునే కోదండరాం నియమించారు. ఓరుగల్లు జిల్లాలో ఉద్యమంలో కదం తొక్కని యువకుడు లేడు, గళం వినిపించని కవులు, కళాకారులు, ఉద్యోగులు, మేధావులు లేరు. పాపిరెడ్డి జేఏసీ చైర్మన్‌గా వ్యవహరించిన సమయంలో జేబులో చేతులు పెట్టుకొని తిరుగుతూ, ఎవరు కారు తెస్తారోనని చూడడం తప్ప పది రూపాయలు ఖర్చుపెట్టిన పాపాన పోలేదు. నాడు నీవు చేసిన శల్య సారథ్యం ఉద్యమంలో అరెస్టులు. పోలీసుల లాఠీ దెబ్బలు, రబ్బర్ బుల్లెట్లు ఎదుర్కొన్న మాలాంటి ఉద్యమకారులందరికీ తెలిసిందే. ఏండ్ల పాటు ఆ పదవులను అనుభవించిన ‘పాపి’ అసమ్మతి రాగం ఎత్తుకోవడం అత్యంత హేయంగా ఉన్నది.నీ చరిత్ర తెలుసుకోకుండా ఉద్యమంలో పాలు పంచుకున్నావన్న ఏకైక కారణంతో ఉన్నత విద్యా మండలికి చైర్మన్‌గా చేసి మొట్టమొదటగా గౌరవించింది నిన్నే కదా? ఎప్పుడైనా నీకు ఆ అర్హత ఉన్నదని భావించావా? ‘వంగాబార్’ సభ్యుడివని నిన్ను కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారిగా నియమిస్తే నీ సొంత ఆస్తుల్లా వర్సిటీని ఖాళీ చేశావు.వరంగల్‌లో ప్రింటింగ్‌కు అవకాశమున్నా గుంటూరులో ప్రింటింగ్ చేపించి లక్షలు గడించింది ఎవరు? పరీక్షల విభాగంలోని స్క్రాప్ యూనివర్సిటీ అనుమతి లేకుండా లారీలకు.. లారీలు అమ్ముకున్నది ఎవరు? నీ అక్రమాలపై ఒక పత్రికలో వచ్చిన బ్యానర్ ‘పాపి’ కథనం మర్చిపోయావా? నీవు నీతిపరుడివా? అయినా నిన్ను భరించినం కదా? ఎకనమిక్స్ విభాగంలో నీకంటే తురుంలు ఉన్నారు. దేశంలో పేరొందిన ఆచార్యులు ఉన్నారు. ఉద్యమ సమయంలో పోలీసులు అడుగు పెడితే వీసీగా రాజీనామా చేస్తానని త్యాగానికి సిద్ధపడ్డ నీతిమంతులు ఉన్నారు. యాదాద్రి జిల్లా కొండాపూర్‌లో అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఉపేందర్ రెడ్డి భూమిని కబ్జా చేసి బెదిరించిన సంఘటన నిజం కాదా? అర్హత లేకున్నా ఏడేండ్లు కుర్చీలో కూర్చొని చేసిన నీతిలేని పనులతో నిన్ను సమా జం ఈసడించుకుంటున్నది. తెలంగాణ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థలోనే అత్యున్నతమైన పదవిని అనుభవించి. ‘కూట్లె రాయి తీయనోడు ఏట్లో రాయి తీత్తడా’ అన్నట్టు ఈయన గారికి ఎమ్మెల్సీ కావాల్సి వచ్చిందట? తనకు పదవుల యావ తప్ప, ప్రజాసేవ చేయాలన్న ఉద్దేశమే ఆయనకు లేదు. అందుకే తనలోని అహంకార కోణాన్ని మరోసారి ప్రస్ఫుటం చేస్తూ, తెలంగాణ అభివృద్ధి వ్యతిరేక శక్తులతో, కులం పేరుతో అధికారంలోకి రావాలనుకుంటున్న శక్తులతో కలవడం ఆయన నిబద్ధతలోని డొల్లతనాన్ని బయట పెడుతున్నది. అన్నం పెట్టిన వాడికి సున్నం పెట్టే విధంగా ప్రతిపక్షాల సమావేశాల్లో పాల్గొనడం, నిందలు వేయడం దివాలకోరు తనాన్ని, ఆయన చౌకబారు ఆలోచనా సరళిని తెలియజేస్తున్నది.దార్శనికుడు కేసీఆర్ నాయకత్వాన్ని మరింత పరిపుష్ఠం చేయాల్సింది పోయి, అన్నీ అనుభవించిన తర్వాత ఇప్పుడు విమర్శలకు పాల్పడటంలో మర్మం ఏంటని ప్రజలు, ఉద్యమకారులు అడుగుతున్న ప్రశ్నలకు పాపిరెడ్డి తక్షణమే జవాబు చెప్పాలి. ఆయన వెంటనే క్షమాపణలు కూడా చెప్పాలి. తెలంగాణ నిర్మాణంలో తాను చేసిన ఒక్క కాంట్రిబ్యూషన్ అయినా చెప్పగలడా అన్నదే ఉద్యమకారుల సూటి ప్రశ్న. ‘పాపి’ నాయకుడు కావాలన్న అత్యాశతో శ్రేష్టపాలనను ఓర్వలేక అనైతికంగా దిగజారి మాట్లాడుతున్నావు.కేసీఆర్ దయతో తెలంగాణ పునర్నిర్మాణ సాధనలో అవకాశం పొందిన ‘పాపి’ కేవలం తన స్వార్థ ప్రయోజనాలను చూసుకుని వ్యవస్థను నిర్వీర్యం చేశాడు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా ఆ వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సింది పోయి దాన్ని నామమాత్రపు వ్యవస్థగా మార్చిన ఘనత పాపిరెడ్డికి చెందుతుందనేది వాస్తవం. నీకు ఆనాడే తప్పులు కనిపిస్తే ఉద్యమ నేత, జనహృదయ ముఖ్యమంత్రి కేసీఆర్ దయతో వచ్చిన పదవిని ఎందుకు వదిలేయలేదని ఉద్యమకారులు ప్రశ్నిస్తున్నారు.ఉద్యమానికి చేసింది పిసరంత అయినా, కొండంత పదవిని, లాభాన్ని పొందిన విషయం మర్చిపోయి కృతజ్ఞత అన్నమాటనే మర్చిపోయావు. ఈరోజు కులతత్వంతో విమర్శలకు దిగుతున్న పాపిరెడ్డి నిజమైన ఉద్యమ ద్రోహిగా నిలిచాడు. కుల దురహంకారంతో ఎన్ని చేసినా తెలంగాణ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నది. అలాంటి తెలంగాణ ప్రజల దృష్టిలో నీవు నేలబారు మేథావిగా నిలపడటం తప్పితే సాధించేది ఏమీ లేదు. ఇలాంటి వారి నియ్యతి, అసలు స్వరూపం పదవి లేనప్పుడే తెలుస్తుంది. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకున్న ‘పాపి’ అక్రమాలపై విజిలెన్స్‌తో విచారణ చేయించాలి.

# పుతిన్‌పై కిరాయి సేన విఫల తిరుగుబాటు - సమాధానం లేని ప్రశ్నలు !

%తిరుగుబాటుకు తగినంత మద్దతు లభించకపోవటం, వాగర్ దళంలోని కొందరు కమాండర్లు కూడా సిద్ధం కాలేదని వార్తలు వచ్చినందున నేత తోక ముడిచినట్లు చెబుతున్నప్పటికీ ఎక్కడా మిలిటరీ ఎందుకు ప్రతిఘటించలేదు, విఫలమైన తరువాత అణచివేయకుండా పుతిన్ రాజీకి ఎందుకు అంగీకరించాడు? ఒకవేళ శిక్షిస్తే ఇతర కిరాయి దళాలు తన పట్టు నుంచి జారతాయని భావించారా? పుతిన్ ఒక బూర్జువా, వాగర్ కంపెనీని పెంచి పోషించటంలో అతగాడేమీ తక్కువ తినలేదు. పశ్చిమ దేశాలు చెబుతున్నట్లు పుతిన్-రక్షణ మంత్రి- మిలిటరీ అధికారుల మధ్య నిజంగానే సంబంధాలు సజావుగా లేవా? ‘పుతిన్ మీద కాదు నా తిరుగుబాటు’ అని చెబుతున్న ప్రిగోజిన్ ఎవరి మీద కుట్రకు తెర లేపినట్లు ?ఇరవై రెండు సంవత్సరాల పాటు రష్యాలో తిరుగులేని అధినేతగా ఉన్న వ్లదిమిర్ పుతిన్ నాయకత్వానికి తొలిసారిగా వాగర్ కిరాయి సాయుధ మూక రూపంలో విఫల సవాలు ఎదురైంది. ఒక్క తూటా కూడా పేలకుండా తిరుగుబాటు ముగిసినప్పటికీ పుతిన్ బలహీనత వెల్లడైంది. తన లక్ష్యం పుతిన్‌ను అధికారం నుంచి తొలగించటం కాదని, తిరుగుబాటు నేత ఎవగెనీ ప్రిగోజిన్ సోమవారంనాడు ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. ఈ ఉదంతానికి సంబంధించి అనేక ప్రశ్నలకు సమాధానం లేదు. దీని గురించి ఊహించిందే అన్నట్లుగా పశ్చిమ దేశాల స్పందన ఉంది. మాస్కోను పట్టుకుంటామంటూ ఉక్రెయిన్ లోని రష్యా ఆధీనంలోని ప్రాంతాల నుంచి బయలు దేరిన ఈ ప్రైవేటు దండు (పిఎంసి) జూన్ 24 శనివారం నాడు ఒక్క తూటాను కూడా పేల్చకుండానే సరిహద్దులోని రష్యా నగరమైన రోస్టోవ్ అన్ డాన్‌లోని మిలిటరీ కేంద్రాన్ని స్వాధీనం చేసుకొన్నది. అక్కడి నుంచి మాస్కో నగరానికి 360 కిలోమీటర్ల దూరంలో ఉండగా (కొన్ని వార్తల ప్రకారం రెండు వందల కిమీ) నాటకీయ పరిణామాల మధ్య తన దళాలు వెనక్కు తిరుగుతున్నట్లు, తిరిగి ఉక్రెయిన్‌లో పోరు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లాలని వాగర్ కంపెనీ అధిపతి ఎవగెనీ ప్రిగోజిన్ ప్రకటించాడు. రష్యా మిత్రదేశమైన బెలారస్ అధినేత అలెగ్జాండర్ లుకషెంకో మధ్యవర్తిత్వంలో కుదిరినట్లు చెబుతున్న రాజీ మేరకు వాగర్ దళం, దాని అధిపతి మీద ఎలాంటి విచారణ ఉండదు. దళాలు తిరిగి ఉక్రెయిన్‌లో ఉన్న ప్రాంతానికి వెళతాయి. అధిపతి ప్రిగోజిన్‌కు బెలారస్ ఆశ్రయం కల్పిస్తుంది. వాగర్ దళాలు తమ వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే అప్పగిస్తే వారి మీద ఎలాంటి విచారణ ఉండదు. తిరుగుబాటులో పాల్గొనని వారిని మిలిటరీ కాంట్రాక్టు దళంలో సర్దుబాటు చేస్తారు. జులై ఒకటవ తేదీలోగా వారు దరఖాస్తు చేసుకోవాలి. రాజీ వార్త వెలువడిన కొద్ది గంటల్లోనే స్వాధీనం




చేసుకున్న రోస్టోవ్ నగరం నుంచి వాగర్ దళం వైదొలిగింది. ప్రిగోజిన్ శుక్రవారం నాడు ఒక ప్రకటన చేస్తూ అవసరం లేకున్నా ఉక్రెయిన్ మీద పుతిన్ పోరుకు దిగాడని, దాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించాడు. తమ దళాల మీద రక్షణ మంత్రి సెర్గీ షోయిగు ఆదేశాల మేరకు రాకెట్లు, హెలికాప్టర్లు, ఫిరంగులతో మిలిటరీ దాడి చేసి రెండువేల మందిని హతమార్చినట్లు ఆరోపించాడు. తమ తిరుగుబాటుకు కారణం ఇదే అని చెప్పాడు. షోయిగుతో భేటీ తరువాత సైనిక దళాల చీఫ్ వాలెరె గెరాసిమోవ్ తమ దండు మీద దాడులకు ఆదేశించినట్లు ఆరోపించాడు. ఈ ఆరోపణను మిలిటరీ తిరస్కరించింది. ఉక్రెయిన్ లోని బఖుమత్ పట్టణాన్ని స్వాధీనం చేసుకోవటంలో వాగర్ దళం కీలకపాత్ర పోషించింది. అంతకు ముందు దేశ పౌరులనుద్దేశించి టీవీలో మాట్లాడిన పుతిన్ తిరుగుబాటును వెన్నుపోటుగా, విద్రోహంగా వర్ణిస్తూ దీనివెనుక ఉన్న వారిని శిక్షించాలని చెప్పాడు. ఈ కారణంగా ఉక్రెయిన్‌పై మిలిటరీ చర్య ఆగదన్నాడు. తిరుగుబాటు ప్రారంభం కాగానే బెలారస్ నేత లుకషెంకో ఒక ప్రకటన చేస్తూ పుతిన్‌కు మద్దతు ప్రకటించాడు. మరో ప్రైవేటు దండు చెచెన్ దళాల నేత కదరివ్ కూడా ఉక్రెయిన్‌లో ఉన్న మూడు వేల మంది తమ వారిని వాగర్ దళం మీద పోరుకు పంపుతున్నట్లు చెప్పాడు. వాగర్ దళాలు వస్తున్న మార్గంలో అనేక చోట్ల తనిఖీ కేంద్రాలు, భారీ ఎత్తున రష్యన్ మిలిటరీ సాయుధ శకటాలను రంగంలోకి దించారు, మాస్కో చుట్టూ భద్రతను పటిష్టం కావించారు. అరవై రెండు సంవత్సరాల ప్రిగోజిన్ ఒక నేరగాడు. పదేళ్ల పాటు జైలులో ఉండి విడుదలైన తరువాత ఆహార సరఫరా కాంట్రాక్టరు అవతారమెత్తాడు. ఆ క్రమంలో పుతిన్ వంట వాడని ఎగతాళి చేసేంతగా దగ్గరయ్యాడు. మిలిటరీ అధికారులతో సంబంధాలు పెట్టుకొని వారి మద్దతుతో జైళ్లలోని నేరగాళ్లు, నిరుద్యోగులను చేరదీసి వాగర్ కంపెనీ పేరుతో కిరాయి సాయుధ దళాన్ని ఏర్పాటు చేశాడు. మిలిటరీ అందచేసిన ఆయుధాలు, నిధులతో లిబియా, సిరియా తదితర దేశాల్లో అమెరికా వినియోగించిన ఐఎస్ కిరాయి మూకలను ఎదుర్కొనేందుకు పని చేశాడు. దాని కొనసాగింపుగానే ఉక్రెయిన్ లోని డాన్‌బాస్ ప్రాంతంలో ఉక్రెయిన్ మిలిటరీతో తలపడి ఆ ప్రాంతాలను పట్టుకోవటంలో, క్రిమియాను స్వాధీనం చేసుకోవటంలో కూడా కీలక పాత్ర పోషించాడు. 2016 ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా కొంత మందితో కలసి సామాజిక మాధ్యమంలో ప్రచారం చేసినట్లు కూడా వెల్లడైంది. తమ దగ్గర పాతిక వేల మంది ఉన్నట్లు ప్రిగోజిన్ ప్రకటించాడు. మరో పాతిక వేల మంది కలుస్తారని, తిరుగుబాటులో కలసి వచ్చే వారందరినీ కలుపుకుంటామన్నాడు. తాము ఎందుకోసమైతే బయలు దేరామో అది

ముగిసిన తరువాత మాతృదేశాన్ని కాపాడుకొనేందుకు తిరిగి వస్తామని చెప్పాడు. రక్షణ మంత్రి దేశాన్ని, పుతిన్‌ను కూడా తప్పుదారి పట్టించాడన్నాడు. కిరాయి మిలిటరీ ఒక పెద్ద దేశంలో విఫల కుట్రకు పాల్పడటం ఇదే ప్రథమం. ప్రపంచంలో ఇలాంటి సంస్థలు 16 వేల వరకు ఉన్నట్లు అంచనా. వీటిలో ఓడలు, గనులు, చమురు బావుల వంటి వాటికి సాయుధ కాపలాతో పాటు ఎవరు డబ్బులిస్తే వారి తరఫున ఇతర దేశాలు మీద యుద్ధాలు చేసేందుకు కూడా జనాలను పంపుతాయి. కొంతమంది వర్ణించినట్లు పురాతన వృత్తులలో రెండవదిగా కిరాయి మిలిటరీ ఉంది. అధికారికంగా లేదా అనధికారికంగా మన దేశంతో సహా దాదాపు అన్ని దేశాలూ పిఎంసిలను కలిగి ఉన్నాయి. వివిధ దాడుల్లో అమెరికా సైనికులు మరణించటంపై తలెత్తిన నిరసన కారణంగా గడచిన మూడు దశాబ్దాలుగా అమెరికా కిరాయి మూకలను రంగంలోకి దించుతోంది. దీంతో సైనికుల మరణాలను తగ్గించుకోవచ్చు, పౌరుల నుంచి నిరసనలు ఉండవు. నిరంతరం మిలిటరీని పోషించాలంటే ఖర్చుకూడా ఎక్కువ. రాబోయే రోజుల్లో అధికారిక మిలిటరీ బదులు ఇలాంటి వారితోనే యుద్ధాలు జరిగే అవకాశాలు లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు. 1990 దశకంలో ప్రతి 50 మంది మిలిటరీ సిబ్బందికి ఒకరు కాంట్రాక్టు ప్రైవేటు మిలిటరీ ఉండగా ఇప్పుడు పదికి ఒకరు ఉన్నట్లు అంచనా. ఆయుధాలతో పాటు పిఎంసిల నిర్వహణ పెద్ద లాభసాటి వ్యాపారంగా మారింది.

లాటిన్ అమెరికాలో పోలీసుల కంటే కిరాయి సిబ్బంది ఎక్కువగా ఉన్నారని చెబుతున్నారు. 1990లో అమెరికా త్రివిధ దళాల్లో 21 లక్షల మంది సిబ్బంది ఉండగా ప్రస్తుతం 14 లక్షలకు కుదించారు. ఆఫ్ఘనిస్తాన్‌లో అధికారిక మిలిటరీ కంటే ఇలాంటి కిరాయి దళాలనే అమెరికా ఎక్కువగా దింపింది. అక్కడ అమెరికా 14 లక్షల కోట్ల డాలర్లు ఖర్చు పెట్టగా మూడో వంతు ప్రైవేటు మిలిటరీ కాంట్రాక్టర్లకే వెళ్లింది. 2001లో 140 బిలియన్ డాలర్లు చెల్లించగా 2019 నాటికి 370 బి. డాలర్లకు పెరిగింది. ఇరాక్ మీద దాడి చేసిన అమెరికా, దాని మిత్ర దేశాలు కూడా అదే చేశాయి. కొన్ని కంపెనీలు పిఎంసి కంపెనీల పేరుతో స్టాక్ మార్కెట్లో వాటాలను కూడా అమ్ముతున్నాయి. సిరియా ప్రభుత్వాన్ని కూలదోసేందుకు అమెరికా పిఎంసిలను రంగంలోకి దింపగా వాటిని ఎదుర్కొనేందుకు రష్యా కూడా వాగర్ వంటి కంపెనీలను మోహరించింది. చమురు సంపదలున్న అరేబియా దేశాలు ఇలాంటి వాటిని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నాయి. ఎమెన్ వంటి చోట్ల అదే జరిగింది. లాటిన్ అమెరికాలో నిరంకుశ పాలకులు ఇలాంటి దళాలతో ప్రతిపక్షాల నేతలు, ఇతరుల మీద దాడులు, హతమార్చటం వంటి దారుణాలకు పాల్పడ్డారు. ఇప్పటికీ కొనసాగుతోంది. ఆఫ్రికాలో చాలా దేశాలు వాగర్‌తో కాంట్రాక్టు కుదుర్చుకున్నాయి. ఏ ప్రైవేటు మిలిటరీ చరిత్రను చూసినా వారి వెనుక ప్రస్తుత, రిటైర్డు మిలిటరీ అధికారులు ఉంటారు. వారికి శిక్షణ ఇచ్చేది కూడా వారే. ప్రపంచ మిలిటరీ చరిత్రను చూసినపుడు క్రీస్తుపూర్వం నుంచి తరువాత కూడా కిరాయి సైనికుల ప్రస్తావన, వినియోగం కనిపిస్తుంది. ఆసియా దేశాలపై దండెత్తిన అలెగ్జాండర్ సేనలో ఐదువేల మంది వరకు ఉన్నారని చరిత్రకారులు చెప్పారు. అతన్ని ఎదుర్కొన్న పర్షియా మిలటరీలో పది వేల మంది గ్రీకులు ఉన్నారు. మన దేశంలోని పాలకులు కూడా కొందరు గ్రీకులను తెచ్చుకున్నట్లు వారిని యవనులుగా వర్ణించినట్లు చరిత్రలో ఉంది. రోమ్ పాలకులు తమ సామ్రాజ్యాన్ని కాపాడుకొనేందుకు, దానిపై దాడులు చేసేందుకు ఇతర దేశాలూ కూడా వేలాది మంది కిరాయి బంట్లను సమకూర్చుకున్నాయి. చైనా యుద్ధ ప్రభువులు కూడా ఇరుగుపొరుగు దేశాలకు చెందిన వారిని కిరాయికి తెచ్చుకున్నారు. ఇక వర్తమాన అంశానికి వస్తే వాగర్ కంపెనీ నేత తిరుగుబాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికా గూఢచారులు పసిగట్టి జోబైడెన్‌కు సమాచారమందించినట్లు అమెరికా మీడియా పేర్కొన్నది. ఈ సమాచారం పుతిన్‌కు ఎందుకు అందలేదు అన్నది ప్రశ్న. ఒక వేళ తెలిసి ఉంటే తగిన జాగ్రత్తలతో రోస్టోవ్ నగరంలోని మిలిటరీ కేంద్రం వద్ద భద్రతా చర్యలెందుకు తీసుకోలేదు? అనేక ప్రశ్నలకు ప్రస్తుతం సమాధానాలు లేవు. తమకు చెల్లించాల్సిన మొత్తాలకు కోత పెట్టారని విమర్శించినట్లు, దళాన్ని మిలిటరీ ఆధీనంలో ఉంచేందుకు వాగర్ తిరస్కరించినట్లు వార్తలు వచ్చినప్పటికీ జాగ్రత్తలు తీసుకోలేదు. నాటో నేతలతో ప్రిగోజిన్ సంబంధాల్లో ఉన్నట్లు కుట్ర తరువాత కొన్ని సూచనలు వెలువడ్డాయి. ఉక్రెయిన్‌పై అవసరం లేకున్నా దాడికి దిగినట్లు పుతిన్ మీద ఆరోపణే అందుకు నిదర్శనం. మూడు వారాలుగా జరుపుతున్న ఎదురు దాడుల్లో ఉక్రెయిన్ భారీగా నష్టపోతున్నట్లు వార్తలు వస్తున్న తరుణంలో తిరుగుబాటు జరిగింది. తిరుగుబాటు ఆశ్చర్యం కలిగించలేదన్నట్లుగా అమెరికా, పశ్చిమ దేశాల స్పందన ఉంది. బెలారస్ నేత లుకషెంకోతో వాగర్ యజమాని జరిపిన రాజీ చర్చల్లో రష్యా రక్షణ మంత్రి షోయిగు, సైనిక అధికారి వాలెరీ గెరాసిమోవ్‌ను తొలగించేందుకు, వాగర్ దళాన్ని ఆఫ్రికా పంపేందుకు అంగీకరించినట్లు నిర్ధారణ కాని వార్తలు వచ్చాయి. ప్రిగోజిన్‌పై దేశద్రోహ విచారణ కొనసాగుతుందని కూడా సోమవారం నాడు కొన్ని వార్తలు పేర్కొన్నాయి. తిరుగుబాటుకు తగినంత మద్దతు లభించక పోవటం, వాగర్ దళంలోని కొందరు కమాండర్లు కూడా సిద్ధం కాలేదని వార్తలు వచ్చినందున నేత తోక ముడిచినట్లు చెబుతున్నప్పటికీ ఎక్కడా మిలిటరీ ఎందుకు ప్రతిఘటించలేదు, విఫలమైన తరువాత అణచివేయకుండా పుతిన్ రాజీకి ఎందుకు అంగీకరించాడు? ఒకవేళ శిక్షిస్తే ఇతర కిరాయి దళాలు తన పట్టు నుంచి జారతాయని భావించారా? పుతిన్ ఒక బూర్జువా, వాగర్ కంపెనీని పెంచి పోషించటంలో అతగాడేమీ తక్కువ తినలేదు. పశ్చిమ దేశాలు చెబుతున్నట్లు పుతిన్-రక్షణ మంత్రి- మిలిటరీ అధికారుల మధ్య నిజంగానే సంబంధాలు సజావుగా లేవా? ‘పుతిన్ మీద కాదు నా తిరుగుబాటు’ అని చెబుతున్న ప్రిగోజిన్ ఎవరి మీద కుట్రకు తెర లేపినట్లు? ఏం జరుగుతోంది, ఏం జరగబోతోంది? ప్రస్తుతానికి సశేషమే.

## వీఆర్ఏల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ అధికారులు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ జేఏసీ చైర్మన్ దివాకర్ వీఆర్ఏల సమస్యలను పూర్తిగా ప్రభుత్వానికి వివరించగా సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ అధికారులు ఈరోజు చర్చలకు ఆహ్వానించటం జరిగింది . ఈ సందర్భంగా విజయవాడ సి సి ఎల్ ఎ ఆఫీసు కార్యాలయము నందు రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శుల సమక్షంలో వీఆర్ఏల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వము చర్చలకు పిలవడం జరిగినది. ఈ సమావేశంలో వీఆర్ఏల సమస్యలపై (ఏపీ రెవెన్యూ జేఏసీ)ఎపి విఆర్ఎ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ధైర్యం ప్రధాన కార్యదర్శి సత్య రాజు మన అసోసియేషన్ ద్వారా మన విఆర్ఎ ల సమస్యలను వివరించి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. విఆర్ఎ ల సమస్యలపై సుదీర్ఘంగా రెండు గంటలపాటు సమావేశంలో చర్చించడం జరిగింది. ఇందుకు సానుకూలంగా సీసీఎల్ఏ అధికారి ఇంతియాజ్ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరించబడతాయని హామీ ఇవ్వడం జరిగింది. ఇందు విషయమై వీఆర్ఏ ల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఇంతియాజ్ కి అక్కడ ఉన్న అధికారులకు మన రాష్ట్ర విఆర్ఎల అందరి తరపున మన రాష్ట్ర అధ్యక్షులు ధైర్యం గారు రాష్ట్ర ప్రభుత్వానికి మరియు సీసీఎల్ఏ ఉన్నతాధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడమైనది. రాష్ట్ర అధ్యక్షులు ధైర్యం మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యరాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజల్లోకి వెళ్లండి... ప్రతి ఓటరును కలవండి: క్లస్టర్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లతో "పులివర్తి సుధారెడ్డి



తిరుపతి జిల్లా, చంద్రగిరి, ప్రజాపాల న్యూస్: ప్రజల్లోకి వెళ్ళి ప్రతి ఓటరును కలిసి టీడీపీ చేసిన ప్రగతిని వివరించాలని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గారి సతీమణి పులివర్తి సుధారెడ్డి గారు పిలుపునిచ్చారు. బుధవారం చంద్రగిరి పంచాయితీ, కొత్తపేట, దాసరివీధిలో క్లస్టర్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లతో "పులివర్తి సుధారెడ్డి" గారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు వెరిఫికేషన్ అత్యంత కీలకమని సూచించారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగించాలన్నారు. ఎక్కడ ఎలాంటి అనుమానాలు ఉన్నా వెంటనే పార్టీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే రాబోయే ఎన్నికలలో పులివర్తి నాని గారి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. ప్రజల్లోకి వెళ్ళి, తెలుగుదేశం పార్టీ చేసిన ప్రగతిని వివరించాలని కోరారు. వైసీపీ వైఫల్యాలను వివరించడంతో పాటు, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కార దిశగా పనిచేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించబోతుందని తెలిపిన పులివర్తి సుధారెడ్డి ఇప్పటి నుంచే ప్రజలతో మమేకం కావాలన్నారు. వార్డులలో నెలకొన్న సమస్యలపై ఆయా వార్డుల నాయకులు దృష్టి సారించడంతోపాటు నాని గారి దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిజం ఎక్సలెన్సి - 2023కి ఎంపికయిన కొమ్మినేని శ్రీనివాసరావు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్. 28 : "2023 నాటా అవార్డ్ ఇన్ జర్నలిజం ఎక్సలెన్సి" అవార్డ్ కు సీనియర్ జర్నలిస్టు, ఆంధ్ర ప్రదేశ్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఎంపిక అయ్యారు. అమెరికా లోని ''డల్లాస్''లో జరిగే ఒక కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేయనున్నారు. ఉత్తర అమెరికా తెలుగు సమితి ( నాటా) ఈ అవార్డును ప్రదానం చేయనుంది. 46యేళ్ళ జర్నలిజం లో వివిధ పత్రికలు, ఛానెళ్ళ లో నిబద్ధత తో పని చేసిన సుదీర్ఘ అనుభవం కొమ్మినేని సొంతం. కె.ఎస్.ఆర్ లైవ్ షో పేరున తెలుగు రాష్టాల్లో వారు ప్రసిద్ధులు. నాటా" ఆహ్వానం మేరకు సి. ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు అమెరికాకు ఈ నెల 29న (గురువారం) పయనమౌతున్నారు. ఉత్తర అమెరికా తెలుగు సమితి (నాటా) ఆధ్వర్యం లో ఏటా జరిగే తెలుగు ప్రజల ఉత్సవాలను యీ ఏడాది (2023) అమెరికా లోని డల్లాస్ లోని "డల్లాస్ కన్వెన్షన్ సెంటర్"లో నిర్వహిస్తున్నారు. జూన్ 30 నుండి జులై 2 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయి. తెలుగు ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రోత్సహిస్తూ వివిధ రంగాలలోని ప్రముఖులను, ఆయా రంగాల్లో విశేష కృషి చేసిన పెద్దలను సన్మానించడం జరుగుతుంది. 2023 సంవత్సర "నాటా అవార్డు ఇన్ జర్నలిజం ఎక్స్ లెన్స్" అవార్డును అందుకునేందుకు కొమ్మినేని శ్రీనివాస రావు అమెరికాకు జులై 1 నాటికి చేరుకుంటారు. తిరిగి జులై 16 న విజయవాడ చేరుకుంటారు.

# గంజాయి అక్రమ రవాణా నిరోధించి, పల్నాడు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా ఉంచాలి: పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 28 (ప్రజా పాలన ప్రతినిధి): గంజాయి అక్రమ రవాణా నిరోధించి పల్నాడు జిల్లాలో గంజాయి జిల్లాగా ఉంచాలని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ పర్యవేక్షణలో గంజాయి ముఠా గుట్టురట్టు చేసిన నరసరావుపేట 2వ పట్టణ పోలీసులు. 14 కేజీల గంజాయిని, ఒక కారుని సీజ్ చేసి, ఆరుగురు ముద్దాయిలను అరెస్టు చేసిన పోలీసులు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ గంజాయి కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించిన ఎస్పీ . పల్నాడు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృత సోదాలు మరియు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించడం జరిగినది. దీనిలో భాగంగా నరసరావుపేట D.S.P కె.వి. మహేష్ పర్యవేక్షణలో నరసరావుపేట 2వ పట్టణ CI పి. వీరేంద్ర బాబు అధ్వర్యంలో ఎస్సై Sk.రహమతుల్లా మరియు వారి సిబ్బంది గంజాయి రవాణా మరియు వినియోగం గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ డ్రైవ్ లో భాగంగా ది.28.06.2023 వ తేదీన SI SK. రహమతుల్లా తన సిబ్బందితో కొంతమంది వ్యక్తులు నరసరావుపేట పట్టణంలోని గుంటూరు రోడ్డులో గంజాయిని అక్రమంగా కలిగి ఉన్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించి గంజాయి విక్రయం మరియు రవాణా చేసే ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 14 కేజీల గంజాయి ని, కారు ను స్వాదినం చేసుకొని అరెస్ట్ చేయడం జరిగినదిపల్నాడు జిల్లా కు చెందిన 1. ముత్తుపాటి అమర్, 2. మర్రి చిన్న కోటేశ్వర రావు, 3. జంగా నరేంద్ర, 4. వాసిమల్ల జాషువా డానియేల్ అను వారు చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని అందుకు గాను గంజాయిని అమ్మి డబ్బులు సంపాదించుదాము అని నిర్ణయించుకున్నారు. అందుకు గాను విశాఖపట్నం కు చెందిన నెమలి వీరబాబు, వాంకడావత్ బాలాజీ ల వద్ద నుండి గంజాయిని తక్కువ ధరకు కొని అధిక ధరకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ది. 28.06.2023 వ తేదీన మధ్యాహ్నం సమయంలో నెమలి వీరబాబు, వాంకడావత్ బాలాజీ లు KA01AA4246 అను నెంబరు గల టాటా ఇండిగో కారులో గంజాయిని విశాఖపట్టణం నుండి నరసరావుపేట కు తీసుకొని వచ్చి, గుంటూరు రోడ్డులో అమర్, చిన్న కోటేశ్వర రావు, నరేంద్ర, జాషువా డానియేల్ లకు గంజాయిని అమ్ముతుండగా అదుపులోనికి తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా నిరోధించి, పల్నాడు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా చేసేందుకు నిఘా పటిష్టం చేసి, ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. స్థానిక పోలీసులతో ప్రత్యేక బృందాలతో నిరంతరం విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు, లాడ్జ్ యజమానులు అనుమానిత వ్యక్తుల వివరాలను పోలీసులకు అందజేయాలని తెలిపినట్లు వివరించారు. ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడకుండా పాత నేరస్తులు, రౌడీషీటర్లపై నిఘా పెట్టామని అన్నారు. పల్నాడు జిల్లా లో నాటు సారాయి తాయారు చేసి అమ్ముతున్న 17 మంది పై PD ఆక్ట్ అమలు పరచి జైలు కు పంపిచడం వలన జిల్లా లో నాటు సారాయిని నిర్మూలించడం జరిగిందన్నారు. రెండు రోజుల క్రితం, గంజాయి అమ్ముతూ 3 కేసులు ఉన్న దుర్గి మండలం కు చెందిన ఒక మహిళ పై PD ఆక్ట్ అమలు పరచి జైలు కు పంపిచడం జరిగిందన్నారు. గంజాయి వినియోగాన్ని నివారించేందుకు, మత్తుపదార్ధాలకు అలవాటుపడిన వారిని గుర్తించి, వారికి డి-అడిక్షన్ సెంటర్లలో కౌన్సెలింగ్ నిర్వహించడం, అక్రమరవాణా విక్రయాలు చేసే వారిలో పరివర్తన కార్యక్రమం ద్వారా మార్పు తీసుకురావడం వంటి చర్యలు సత్ఫలితాలనిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు బానిసై, వారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవుపలికారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాశాలల వద్ద మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై విద్యార్ధులకు అవగాహన కల్పించడానికి అవగాహన సదస్సులను మరియు హోర్డింగ్స్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

## ఆర్టీసీకి ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు వితరణ



నూజివీడు, జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి:నూజివీడు పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న 80 బస్సులకు శ్రీ భాను దంత వైద్యశాల రూట్ కెనాల్ ట్రీట్మెంట్ సెంటర్ నిర్వాహకులు, దంత వైద్యులు డాక్టర్ దేవిశెట్టి దినేష్ బాబు ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు బుధవారం వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రయాణికులకు, ఆర్టీసీ కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు వితరణగా అందించడం అభినందనీయమన్నారు. డాక్టర్ దేవిశెట్టి దినేష్ బాబు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. లయన్ పి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండులో కావలసిన అవసరాలను తెలియచెప్పగానే, స్పందించి ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు వితరణగా అందిస్తానని ముందుకు వచ్చిన డాక్టర్ దేవిశెట్టి దినేష్ బాబు నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. కరోనాకు ముందు నుండి ఎన్నో సామాజిక సేవలు చేసిన డాక్టర్ దినేష్ బాబు వైద్యరంగంలో ఓ విలక్షణమైన వ్యక్తిగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాత, వైద్యులు దేవిశెట్టి దినేష్ బాబు మాట్లాడుతూ సామాజిక సేవ పౌరుల బాధ్యతగా గుర్తించాలని, తన వంతు సాధ్యమైనన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా స్థానికంగా ఉన్న ఏపీఎస్ఆర్టీసీ డిపోలో బస్సులలో ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు అవసరమని లయన్ పి కృష్ణ ప్రసాద్ తెలపడంతో, తాను ముందడుగు వేసి అందరికీ ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. అవకాశాన్ని బట్టి మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు అందుబాటులో దంత వైద్య సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

## ఆధారాలు లేకుండా దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు: వ్యవసాయ ఏఎంసి చైర్మన్ ఆకుల



పొన్నూరు జూన్28( ప్రజా పాలన ప్రతినిధి) : హత్య రాజకీయాలు చీకటి వ్యాపారాలకు మారుపేరుగా ఉన్న తెదేపా నాయకులు రాజకీయలబ్ధికోసమే వైయస్సార్సీపి నాయకులపై దుష్ప్రచా రానికి తెర తీశారని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకులవెంకటేశ్వరరావుదుయ్యబట్టారు. స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కెటింగ్ యార్డ్ లో ఉద్యోగి అయిన షేక్ హుస్సేన్ బాషు ఉద్యోగ నిర్వహణలో ఉండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని హత్యగా చిత్రీకరించి పచ్చ మీడియా ద్వారా రాద్ధాంతం చేసి స్థానిక ఎమ్మెల్యేను వైకాపా నాయకులకు దాన్ని అంటగట్టి తెదేపా నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు . ఈ సందర్భంగా సూపర్వైజర్ అవినాష్ ఇచ్చిన రిపోర్టును బహిర్గతం చేసి చూయించి , అసలు ఎఫ్ఐఆర్ లో ఏముందో తెదేపా నాయకులు సరిగ్గా తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. లేని విషయాలను కూడా ఉన్నట్లుగా చూపి వైకాపా నాయకుల పై బురద జల్లడం ద్వారా లబ్ధి పొందేందుకు వారు చేస్తున్న విఫ్ల ప్రయత్నాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. హత్య రాజకీయాలు చేస్తున్నది ఎవరో ప్రజలకు బాగానే తెలుసని ఆయన పేర్కొన్నారు .సందర్భంగా మల్లెల రాజు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర నిషా లో ఉన్న మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబురావు ఒళ్ళు మరిచి మాట్లాడటాన్ని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. అసలు ముందు నీ చరిత్ర ఏమిటో తెలుసుకోవాలని, నరేంద్ర నిషా లోంచి బయటికి వచ్చి ఎస్సీలకు ఏదైనా మంచి చేస్తే ప్రజలు హర్షిస్తారని ఆయన హితవు పలికారు. టిడిపి హయాంలో నీలా సుధాకర్ ,డాక్టర్ రాజారావు, తమలాంటి ఎందరో వైకాపా నాయకులపై తప్పుడు కేసులు బనాయించి కులాల మధ్య చిచ్చులు పెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ నాయకులదేనని ఆయన దుయ్యబట్టారు. నీతి నిజాయితీతో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులపై బురద జల్లడం ద్వారా లబ్ధి పొందాలని చూడటం సరైన పద్ధతి కాదని, పార్టీ మెప్పుకోసం తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని ఈ విషయంలో ఓపెన్ డిబేట్ కు తాము సిద్ధమేనని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ నాయకుడు ఎందేటి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఏ పనిలేని ఖాళీగా ఉన్న తేదేప నాయకులకు వైయస్సార్సీపి నాయకులపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. షేక్ హుస్సేన్ బాషు మరణం బాధాకరమని, ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ ఓనరు తెదేపా కార్యకర్తలేనని కానీ దాన్ని వైకాపాతో అంతకట్టడాన్ని సరైన పద్ధతి కాదని ఆయన హితువు పలికారు. ఇటువంటి దుష్ప్రచారాలు చేస్తే ఖబర్దార్ సహించేది లేదని ఆయన పేర్కొన్నారు పోటీ పడితే అభివృద్ధిపై పడాలని రాజకీయ లబ్ధి కోసం ఇటువంటి దుష్ప్రచారాలకు పాల్పడటం సరైన పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు. పెరికలకృష్ణమోహన్ మాట్లాడుతూ షేక్ హుస్సేన్ బాషు మృతిని రాజకీయ లబ్ధి కోసం తెదేపా నాయకులు వాడుకోవడాన్ని తప్పుపట్టారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మాని ప్రజల మన్ననలు పొందేందుకు ఏదైనా మంచి చేయాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోపొన్నూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరావు , జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పెరికల కృష్ణమోహన్, స్టేట్ ఇరిగేషన్ శాఖ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణ ,మార్కెట్ యార్డ్ బోర్డు డైరెక్టర్ మల్లెల రాజు ,ఆలూరు గ్రామ సీనియర్ నాయకులు అధిశేషు , ఎస్ టి నాయకులు యాందేటి వెంకట సుబ్బయ్య ,దేవరకొండ గోపీ , మైనార్టీ నాయకులు షేక్ సుభాని పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు.

## కలిమిశ్రీకి కుసుమ ధర్మన్న సాహిత్య సేవాపురస్కారం



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి:'మాకొద్దీ నల్లదొరతనం' అంటూ నినదించిన తొలి అంబేడ్కరిస్టు కవి కుసుమ ధర్మన్న పేరిట ఆయన మనవరాలు డా. రాధా కుసుమ ఏర్పాటు చేసిన 'కుసుమ ధర్మన్న కళాపీఠం' విజయవాడకు చెందిన నవమల్లెతీగ సంపాదకులు కలిమిశ్రీ ని సాహిత్యసేవా పురస్కారానికి ఎంపిక చేసింది. కలిమిశ్రీ గత మూడున్నర దశాబ్దాలుగా పత్రికారంగంతో మమేకమై వున్నారు. ఆంధ్రపత్రికతో మొదలైన ఆయన ప్రస్థానం తరువాత ఆంధ్రజ్యోతి, జ్యోతిచిత్ర, విద్య, ధ్యానమాలిక, రేపటికోసం పత్రికల్లో వివిధ హోదాల్లో కొనసాగింది. భారతి సాహిత్య మాసపత్రిక చివరి మూడు సంచికల్లో పని చేసిన అనుభవం ఆయన సొంతం. ప్రస్తుతం గత 16 సంవత్సరాలుగా నవమల్లెతీగ సాహిత్య మాసపత్రికను నిరాటంకంగా నడుపుతూ రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంతోమంది సాహితీవేత్తలకు ఆ పత్రికలో చోటు కల్పిస్తున్నారు. ముఖ్యంగా కొత్తతరం సాహితీవేత్తలను ప్రోత్సహించడంలో ముందడుగు వేస్తున్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం మరియు మల్లెతీగ సాహిత్య సేవాసంస్థల ద్వారా ఎన్నో సాహిత్య కార్యక్రమాలు చేస్తున్నారు. మల్లెతీగ సాహిత్య పురస్కారంతో ఈతరం కవులు రాస్తున్న మంచి కవిత్వాన్ని రికార్డు చేస్తున్నారు. దళిత ఉద్యమ వైతాళికుడు కుసుమ ధర్మన్న గారు 'జయభేరి' పత్రిక నడిపి సమాజాన్ని ఎంతో చైతన్యపరిచారు. కలిమిశ్రీని ఈ పురస్కారానికి ఎన్నుకోవడానికి ప్రధాన కారణం– ఆయన ఎంతో నిబద్ధతతో విలువలతో కూడిన నవమల్లెతీగ సాహిత్య మాసపత్రికను నడపడం, సాహితీసేవా కార్యక్రమాలు నిర్వహించడమేనని కళాపీఠం పురస్కార కమిటీ భావించింది. జులై 16న విజయవాడలో జరిగే ప్రత్యేక సాహిత్య కార్యక్రమంలో కలిమిశ్రీకి కుసుమ ధర్మన్న సాహిత్యసేవా పురస్కారాన్ని కుసుమ ధర్మన్న కళాపీఠం అందజేస్తుంది. ఈ అవార్డుకు రూ.11,116/–ల నగదుతో జ్ఞాపిక, శాలువాతో సత్కారం వుంటుంది.

## పన్నాటి కోటయ్య కర్మక్రియలకు సాయం



ఏర్పేడు ప్రజాపాల న్యూస్. ఏర్పేడు మండలం నాగంపల్లి గ్రామంలో పన్నాటి కోటయ్య కర్మ క్రియల గాను సిపాయి భరోసా చిత్తూరు ఉమ్మడి ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం 42 కుటుంబ సరుకులను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏ కుటుంబంలో యజమాని మరణించిన ఈ సిపాయి భరోసా ప్రతి ఒక కుటుంబానికి అందజేయగలనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాది దశరధి రామిరెడ్డి,ముని రెడ్డి, వెంకట్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## 6న వీపీబీ శాస్త్ర ట్రస్ట్ కౌలు వేలం: తాసిల్దార్ సుగుణ


గోకవరం జూన్ 28 ప్రజా పాలన : మండల కేంద్రమైన గోకవరం లో వీపీబీ శాస్త్ర ట్రస్ట్ భూములకు జులై 6 వ తేదీన కౌలు వేలం నిర్వహిస్తున్నామని తాసిల్దార్ సుగుణ ఒక ప్రకటనలో తెలిపారు గ్రామంలోని సర్వే నంబరు 10/1/.245,249,236లో ఉన్న సుమారు 10 ఎకరాల భూమిని ఈ ఏడాది జులై 1 తేదీ నుంచి వచ్చే ఏడాది జులై 30వరకు సాగు చేసు కునేందుకు జూన్ 6న స్థానిక తహసిల్దార్ కార్యాలయం మధ్యాహ్నం 3 గంటలకు వేలం నిర్వహిస్తున్నారు. ఆసక్తి ఉన్న వారు దరావత్తు సొమ్ము 10 వెలు చెల్లించి వేలంలో పాల్గొనలన్నారు ఈ వేలానికి సంబంధించిన నియమ నిబంధనలు గ్రమ పంచాయతీ. తహసిల్దార్ మండల పరిషత్ పోలీస్ గోకవరం పీఏ సీఎస్ సొసైటీ కార్యాలయంలో నోటీసు బోర్డులు ప్రచురిస్తున్నారు

# కామ్రేడ్స్‌తో పొత్తుకు బీఆర్ఎస్ లెఫ్టా-రైటా..?



హైదరాబాద్, జూన్ 28, : మునుగోడు బై ఎలక్షన్‌లో ఆ స్నేహం చూసి అసెంబ్లీ ఎన్నికలనాటికి ఫ్రెండ్‌షిప్ స్ట్రాంగ్ అవుతుందనుకున్నారు. ఖమ్మం, నల్గొండ సహా కొన్ని జిల్లాల్లో గెలుపోటములను ప్రభావితం చేసే వామపక్షాలతో బీఆర్ఎస్‌కి పొత్తు కుదరడం ఖాయమనే అనుకున్నారు. పొత్తులుంటాయని ఆ పార్టీల ముఖ్యనేతలు చెప్పకపోయినా. .కాదనైతే ఇప్పటిదాకా ఖండించలేదు. కానీ ఎన్నికలకు ఆర్నెల్ల సమయమే ఉన్నా? పొత్తుల దిశగా అడుగులు మాత్రం పడలేదు. అదే సమయంలో జాతీయస్థాయిలో కాంగ్రెస్ ఇతర విపక్షపార్టీలతో కలిసి కదిలేందుకు కామ్రేడ్లు సిద్ధమవుతున్నారు. దీంతో దాని ఎఫెక్ట్ తెలంగాణపైనా పడటం ఖాయంలా కనిపిస్తోంది. పాట్నా సమావేశం తర్వాత విపక్షపార్టీల ఐక్యతపై క్లారిటీ వస్తోంది. బీజేపీని ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్ సహా మిగిలిన ప్రధాన విపక్షపార్టీలు ఒకేతాటిపై కొస్తున్నాయి. వామపక్షపార్టీల జాతీయ నేతలు ఈ మీటింగ్‌కి హాజరై తమ స్టాండ్ ఏమిటో చెప్పేశారు. జాతీయపార్టీగా బలం పుంజుకునే ప్రయత్నాల్లో ఉన్న బీఆర్ఎస్.. పాట్నా మీటింగ్‌కి దూరంగా ఉంది. ఇదే సమయంలో బీఆర్ఎస్.. బీజేపీకి దగ్గరయ్యే ప్రయత్నాల్లో ఉందంటూ సంచలన ఆరోపణలు చేస్తున్నారు కాంగ్రెస్ నేతలు. దీంతో తెలంగాణలో కేసీఆర్ పార్టీతో పొత్తుల విషయంలో వామపక్ష పార్టీలు పునరాలోచనలో పడ్డట్లు కనిపిస్తోంది. కర్నాటకలో కాంగ్రెస్ విజయం కూడా లెఫ్ట్ పార్టీలపై ప్రభావం చూపిందంటున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి మద్దతుగా నిలిచాయి సీపీఐ, సీపీఎం. అధికారపార్టీ తరపున ప్రచారం కూడా చేశాయి. బైపోల్‌లో గులాబీపార్టీ గెలుపుతో వామపక్షాలతో ఆ పార్టీ బంధం అసెంబ్లీ ఎన్నికల నాటికి మరింత బలపడుతుందని అనుకున్నారు. అయితే కిందిస్థాయి నాయకుల్లో చర్చలే తప్ప ముఖ్య నేతల మధ్య మంతనాలు లేకపోవటంతో పొత్తులుంటాయా లేదా అన్నది ఇప్పటిదాకా ఊహాజనితంగానే ఉంది. పాట్నా సమావేశం తర్వాత అన్ని లెక్కలూ వేసుకున్న వామపక్షపార్టీలు బీఆర్ఎస్‌తో పొత్తు విషయంలో అంత ఆసక్తిగా లేవన్న చర్చ మొదలైంది. బీజేపీని నిలువరించే విషయంలో బీఆర్ఎస్ చొరవ సరిపోదన్న అభిప్రాయంతో ఉన్నారు వామపక్షపార్టీల నేతలు. బీజేపీని ఓడించేందుకు ఏ సెక్యులర్ పార్టీతోనైనా జట్టు కట్టడానికి సిద్ధమంటున్నారు సీపీఐ ముఖ్యనేతలు. తెలంగాణలో బీఆర్ఎస్‌తో పోటీపడే ప్రధాన పక్షం కాంగ్రెసేనని ఆ పార్టీ కీలకనేత నారాయణ స్పష్టంచేయటంతో.. ఆ పార్టీకి పొత్తుల ఆప్షనేంటో అందరికీ అర్ధమైపోతోంది. జాతీయస్థాయిలో కాంగ్రెస్‌తో కలిసినడుస్తూ ఆ పార్టీనే ప్రధాన ప్రత్యర్థిగా భావిస్తున్న బీఆర్ఎస్‌తో పొత్తు కొంత ఇబ్బందికరమేననుకుంటున్నాయ్ వామపక్షాలు. అయితే తమవైపునుంచి పొత్తులుండవన్న ప్రకటన చేయకుండా.. వ్యూహాత్మకంగా వ్యవహరించాలన్న ఆలోచనతో ఉన్నాయి లెఫ్ట్ పార్టీలు. హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ని లక్షమెజారిటీతో గెలిపించాలని కేటీఆర్ పిలుపునిస్తే.. అక్కడ ఆయన్ని ఓడించడమే తమ టార్గెట్టని సీపీఐ ప్రకటించింది. హుస్నాబాద్ నుంచి పోటీకి సిద్ధమయ్యారు సీపీఐ రాష్ట్ర నేత చాడ వెంకటరెడ్డి. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పోటీచేయాలనుకుంటున్న పాలేరులో కూడా సేమ్ సీన్. వామపక్ష పార్టీల ఉనికిఎక్కడిదన్నట్లు అక్కడి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కందాల మాట్లాడారు. దీనికి గట్టి కౌంటరే ఇచ్చారు సీపీఎం నేతలు. బీఆర్ఎస్‌తో పొత్తుండదని తెగేసి చెప్పడంలేదు లెఫ్ట్‌పార్టీలు. కేసీఆర్ పార్టీ రియాక్షన్ ఎలా ఉంటుందోనని వేచిచూస్తున్నాయి. పొత్తులున్నా లేకపోయినా ఎక్కడెక్కడ పోటీచేయాలన్నదానిపై సీపీఐ, సీపీఎం ఇప్పటికే ఓ నిర్ణయానికొచ్చినట్లు కనిపిస్తోంది. ఒకవేళ బీఆర్ఎస్‌తో పొత్తులపై చర్చలు జరిగితే సీట్ల విషయంలో రాజీపడొద్దన్న పట్టుదలతో ఉన్నారు కామ్రేడ్లు. అదే సమయంలో తమ స్టాండ్ ఏంటో కూడా స్పష్టంచేయాలనుకుంటున్నారు. అందుకే బాల్ ఇప్పుడు బీఆర్ఎస్ కోర్టులోనే ఉందన్న మాట కమ్యూనిస్టు నేతల నోటినుంచి వస్తోంది. రెండుసార్లు అధికారంలో కొచ్చిన బీఆర్ఎస్ కంటే కర్నాటక విజయంతో స్పీడ్ పెంచిన కాంగ్రెస్‌తోనే కలిసి కదిలే ఆలోచనతో ఉన్నాయట వామపక్ష పార్టీలు. అదే సమయంలో తాము అడిగినన్ని సీట్లిస్తే కొన్ని షరతులకు లోబడి పొత్తులకు అంగీకరించే అవకాశం కూడా లేకపోలేదన్న వాదన వినిపిస్తోంది. సీపీఐ నేత కూనంనేని వ్యాఖ్యలు దీనికి బలం చేకూర్చేలా ఉన్నాయి. ఆయన చెబుతున్నదాని ప్రకారం బాల్ ఇంకా కోర్టులోనే ఉంది. మరి కామ్రేడ్లతో పొత్తుకు గులాబీపార్టీ ముందుకొస్తుందా.. మీ దారి మీరు చూసుకోమంటుందా? ఖమ్మంలాంటి కీలక జిల్లాలో ప్రభావం చూపగల పొంగులేటి కాంగ్రెస్‌లో చేరుతుండటంతో.. బీఆర్ఎస్–వామపక్షాల పొత్తు ప్రయత్నాలు ఏ మలుపు తీసుకుంటాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా ఉంది.

# తెలంగాణ బీజేపీ కోల్డ్ వార్




హైదరాబాద్, జూన్ 28, :అసంతృప్తి నేతలను హైకమాండ్ ఢిల్లీకి పిలిచి మాట్లాడుతుంది. అయితే ఢిల్లీ వెళ్లిన ఈటల, కోమటిరెడ్డికి వింత అనుభవం ఎదురైనట్లు తెలుస్తోంది. తెలంగాణలో బీజేపీ ప్లాన్ రివర్స్ అవుతున్నట్లు కనిపిస్తోంది. కర్ణాటక ఫలితాల ప్రభావంతో ఇతర పార్టీల నుంచి బీజేపీ చేరిన నేతలు పక్క చూపులు చూస్తున్నారు. దీంతో పాటు నేతల మధ్య విభేదాలు తలెత్తడంతో బీజేపీ జాతీయ నాయకత్వం రంగంలోకి దిగింది. అసంతృప్తి నేతలను ఢిల్లీకి పిలిచి మాట్లాడుతోంది. ఇప్పటికే ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఢిల్లీకి పిలిచి సమస్యలపై ఆరా తీసింది. బీఆర్ఎస్ ఎదుర్కొనేందుకు బీజేపీ ప్రస్తుత వ్యూహాలు సరిపోవని తమ సమస్యలను హైకమాండ్ కు వివరించారు. అయితే హైకమాండ్ నుంచి సరైనా స్పందన రాకపోవడంతో నేతలు ఇరకాటంలో పడ్డారు. తెలంగాణ బీజేపీలో ఇంటర్నల్ వార్ నడుస్తోంది. ఇప్పుడు ఈ వివాదం ఢిల్లీ వరకు చేరింది. బీజేపీలోకి భారీగా చేరికలు ఉంటాయని భావించినా ఆ ప్రయత్నాలు సఫలం కాలేదు. పార్టీలో బండి సంజయ్, ఈటల వర్గాలుగా నేతలు విడిపోయారని తెలుస్తోంది. పార్టీలో కొంత మంది బండి సంజయ్ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్నారని సమాచారం. తెలంగాణ బీజేపీ చీఫ్ ను మార్చాలని కొందరు నేతలు బీజేపీ హైకమాండ్ కు ఫిర్యాదు చేశారు. పార్టీలో పరిణామాలపైనా రిపోర్టులు ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే బీజేపీ అధినాయకత్వం మాత్రం తెలంగాణ చీఫ్ ను మార్చే యోచనలో లేదని విశ్లేషకులు అంటున్నారు. బీజేపీ హైకమాండ్ చర్యలు తీసుకోకపోవడంతో కొందరు నేతలు ఇతర పార్టీల వైపు చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈటల, కోమటిరెడ్డి బీజేపీ నాయకత్వంపై అసంతృప్తిగా ఉన్నారని ఇటీవల జోరుగా ప్రచారం జరిగింది. బీఆర్ఎస్ పట్ల బీజేపీ హైకమాండ్ మెతకగా వ్యవహరిస్తుందని, తెలంగాణలో అధికారంలోకి రావాలంటే ప్రస్తుత వ్యూహాలు సరిపోవని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. పార్టీ మారాలని తమ అనుచరుల నుంచి ఒత్తిళ్లు ఎక్కువయ్యాయని ఈ నేతలు అంటున్నారు. దీంతో బీజేపీ హైకమాండ్ తో చర్చించి ఫైనల్ నిర్ణయం తీసుకోవాలని ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ అగ్రనేతలతో సమావేశమయ్యారని తెలుస్తోంది. కేటీఆర్ కు అపాయింట్మెంట్ ఇవ్వటం, లిక్కర్ కేసులో కవిత అరెస్ట్ కాకపోవటంతో వెనుక బీఆర్ఎస్, బీజేపీ ఒప్పందం ఉందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. బీఆర్ఎస్ ఓటమే లక్ష్యంగా తాము పార్టీలో చేరామని ఈటల, కోమటిరెడ్డి అంటున్నారు. బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణలో పర్యటించినా... ఈటల, కోమటిరెడ్డి ఢిల్లీలోనే ఉండిపోయారు. బీజేపీ అగ్రనేతలతో వీరిద్దరూ భేటీ అవుతున్నారు. అయితే బీజేపీ హైకమాండ్ నుంచి ఈ ఇద్దరకు స్పష్టమైన హామీ లభించలేదని తెలుస్తోంది. పార్టీ మారాలని తమపైన ఒత్తిడి ఉందని చెప్పినా బీజేపీ నాయకత్వం పట్టించుకోలేదని సమాచారం. పార్టీ వీడే ఆలోచన మార్చుకోవాలని అధినాయకత్వం చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో ఈటల, కోమటిరెడ్డి భవిష్యత్ నిర్ణయాలపైన మల్లగుల్లాలు పడుతున్నారు. హైకమాండ్ తీరు అంతు చిక్కటం లేదని ఈ నేతలు అంటున్నారని కీలక సమాచారం. అటు వ్యాపారాలు, ఇటు రాజకీయాలు దేనిని పణంగా పెట్టలేక సతమతం అవుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు తెలంగాణ కాంగ్రెస్ నేతలు మాత్రం ఘర్ వాపసీపై దృష్టిపెట్టారు. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు సమావేశం అయ్యారు. జులై 2న ఖమ్మం సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించారు. ఈ సభలో పొంగులేటి, జూపల్లి సహా 35 మంది నేతలు కాంగ్రెస్ లో చేరనున్నారు. ఈ తరుణంలో కొన్నాళ్లు వేచిచూసి నిర్ణయాలు తీసుకోవాలని ఈటెల, కోమటిరెడ్డితో సహా పలువురు నేతలు భావిస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు.

# కాంగ్రెస్ గూటికి చంద్రశేఖర్

వికారాబాద్, జూన్ 28, :వికారాబాద్ నియోజకవర్గం నుంచి రికార్డు స్థాయిలో వరుసగా 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి డాక్టర్ ఏ చంద్రశేఖర్ రికార్డు సృష్టించారు. మొదటిసారి 1985లో తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి గెలిచిన చంద్రశేఖర్, వికారాబాద్ నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా ఎదిగాడు. 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి వరుసగా 4 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. అనంతరం 2001లో మలిదశ తెలంగాణ ఉద్యమం ప్రారంభ సమయంలో కేసీఆర్ పిలుపుతో బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చి 2004 సాధారణ ఎన్నికల్లో కూడా గెలిచి, వరుసగా 5 సార్లు గెలిచిన ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించాడు. ఆ సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా కూడా పనిచేశారు. తెలంగాణ వ్యూహంలో భాగంగా 2008లో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం, అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ చేతిలో ఓటమి పాలయ్యాడు. 2009లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యాడు. డాక్టర్ ఏ చంద్రశేఖర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత తెలంగాణ రాష్ట్ర సమితికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరాడు. 2014లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేయలేదు. 2018లో కాంగ్రెస్ పార్టీ టికెట్ దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా సింహం గుర్తుపై పోటీ చేసిన ఏసీఆర్, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ మధ్య పోటీలో ఓటమిపాలయ్యారు. కేవలం మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఓడించాలనే ఉద్దేశంతోనే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశానని నాడు ఏసీఆర్ స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. అనంతరం చేసేది లేక 2021లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరాడు. ప్రస్తుతం బీజేపీ పార్టీలో కొనసాగుతున్న ఏసీఆర్, పార్టీలో ఉన్నా లేనట్లేనా? అన్నట్లుగా చర్చలు నడుస్తున్నాయి. బీజేపీ పార్టీలో కొనసాగుతున్నా కేవలం నామమాత్రంగా మాత్రమే పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందని చర్చలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయ పార్టీ బీజేపీ తప్ప మరో పార్టీ లేదు అనే టాక్ రావడంతో ఆ పార్టీలో చేరిన ఏసీఆర్ కన్ఫ్యూజన్‌లో పడ్డాడు అనే చర్చ నడుస్తోంది. 2021లో కాంగ్రెస్ తెలంగాణాలో భూస్థాపితం అవుతుంది అనేలా సంకేతాలు వచ్చినా, ప్రస్తుతం రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ రోజు రోజుకు పుంజుకుంటుంది. పైగా రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌పై ప్రజల్లో సెంటిమెంట్ ఉంది. మరోపక్క సీఎం కేసీఆర్ పాలనపై వ్యతిరేకత కూడా రోజు రోజుకు పెరుగుతుండడంతో చంద్రశేఖర్ చూపు కాంగ్రెస్‌పై పడిందనే టాక్ వినిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్న సమయంలో కూడా మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ పార్టీని వీడకుండా, అధికార పార్టీ నుంచి ఆహ్వానం వచ్చినా వెళ్లకుండా నమ్మకంగా ఉన్న కారణంగా ఈ సారి వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గడ్డం ప్రసాద్ కుమార్‌నే అధిష్టానం ఫైనల్ చేసింది. దాంతో ఏసీఆర్ ఈసారి ప్రసాద్ కుమార్‌ను డిస్ట్రబ్ చేయకుండా ఆనయ గెలుపు సహకరిస్తూ మరో నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్నాడని, త్వరలోనే మళ్లీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోనున్నాడనే చర్చ నడుస్తుంది. ఇందులో భాగంగా చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా లేదా మరో చోటు నుంచి పోటీ చేసే అవకాశం ఉందని టాక్ నడుస్తోంది. ఇదిలా ఉంటే తన ప్రధాన శత్రువు కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా కంకణం కట్టుకున్న ఏసీఆర్, ఆ లక్ష్యం నెరవేరాలంటే ఏ పార్టీలో ఉండాలి అనే అంశంలో సతమతం అవుతున్నారని టాక్.

# హైదరాబాద్‌కు ఔటర్ రింగ్ రైల్..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ నలువైపుల ఉన్న రైల్వే లైన్లను కలుపుతూ ఔటర్ రింగ్ రోడ్డుకు అనుబంధంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం ఉంటుందని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రజారవాణాతో పాటుగా వస్తువుల రవాణా కూడా పెరిగి, వ్యాపారపరంగా గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. రీజనల్ రింగ్ రోడ్డు చుట్టుక్కల వచ్చే పరిశ్రమలు, మాల్స్, వినోద కేంద్రాలు, శాటిలైట్ టౌన్స్ మొదలైన వాటి ద్వారా లక్షలాది కొత్త ఉద్యోగాలు వస్తాయని దీనిద్వారా విద్య, వ్యాపారం, ఉపాధి అవకాశాలు పెద్దఎత్తున పెరగటంతో పాటు మెడికల్ సౌకర్యాలు కూడా సమయానికి అందుబాటులో ఉంటాయని అన్నారు.

హైదరాబాద్‌తో పాటు తెలంగాణ అభివృద్ధికి ఈ ప్రాజెక్టు చాలా కీలకంగా మారనుందని కిషన్‌రెడ్డి వివరించారు. కరీంనగర్ – హసన్‌పర్తి మధ్య 61 కిలోమీటర్ల రైల్వే లైన్ సర్వే కోసం కోటిన్నర రూపాయలు కేటాయించినట్లు వెల్లడించారు. అలాగే భక్తుల సౌకర్యార్థం యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ రెండో ఫేజ్ పనులను సంపూర్ణంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో రూ.330 కోట్లతో చేపట్టనున్నట్లు కేంద్రమంత్రి చెప్పారు. ముందుగా నిర్ణయించుకున్న దాని ప్రకారం మూడింట రెండొంతుల ఖర్చును (2/3) రాష్ట్రం భరించాల్సిన ఉన్నా, అక్కడి ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో మొత్తం ఖర్చును కేంద్రమే భరించనున్నట్టు తెలిపారు. రాష్ట్రాల్లో జరిగే అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మూలధన వ్యయాలకు సమయానుగుణంగా మరింత సహకారాన్ని అందించేందుకు 2020–21లో కేంద్రం ప్రారంభించిన 'రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి ప్రత్యేక సహాయ పథకం'లో భాగంగా.. 2023–24 ఆర్థిక సంవత్సరానికిగానూ రూ.2,102 కోట్లను కేంద్రం మంజూరు చేసిందని ఆయన చెప్పారు. కరోనా కారణంగా రాష్ట్రాలకు జరిగిన నష్టం నుంచి కొంతమేరకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వాలకు 50 సంవత్సరాలకుగానూ వడ్డీ లేని రుణంగా ఈ పథకాన్ని కేంద్రం ప్రారంభించింది. ఈ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2020–21 నుంచి 2023–24 వరకు తెలంగాణ రాష్ట్రానికి రూ.5,221.92 కోట్లు మంజూరు చేసిందని ఆయన వెల్లడించారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు సంబంధించిన వివిధ పథకాలను/కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయటానికి, అభివృద్ధి చెందుతున్న వ్యాధుల నిర్ధారణకు రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన సహకారాన్ని అందించటానికి వీలుగా అత్యాధునిక వ్యాధి నిర్ధారణ సౌకర్యాలతో కూడిన నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ కేంద్రాన్ని తెలంగాణలో ఏర్పాటు చేయటానికి గతంలోనే కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డిగుర్తు చేశారు. ఇటీవలే గోవాలో ముగిసిన జీ20 పర్యాటక మంత్రుల స్థాయి సమావేశాలు విజయవంతమయ్యాయని, గోవా రోడ్ మ్యాప్ ద్వారా ప్రపంచ పర్యాటక రంగాభివృద్ధితో పాటు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని ఆయన పేర్కొన్నారు. భారత పర్యాటకాన్నిసరికొత్త పుంతలు తొక్కించేందుకు సెప్టెంబర్‌లో ఢిల్లీలో గ్లోబల్ టూరిజం ఇన్వెస్టర్స్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

**నాయకత్వ మార్పుపై చర్చ లేదు**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ నాయకత్వంలో మార్పులు చేర్పులపై వస్తున్న కథనాలు, ఊహాగానాల గురించి కిషన్ రెడ్డిని విలేకరులు ప్రశ్నించగా.. అలాంటి చర్చ ఏదీ పార్టీలో జరగలేదని అన్నారు. తాజాగా అసెంబ్లీ ఎన్నికలు జరిగిన కర్ణాటకతో పాటు తెలంగాణ, ఒడిశా సహా మరికొన్ని రాష్ట్రాల్లో నాయకత్వ మార్పుపై బీజేపీ అధిష్టానంలో కసరత్తు చేస్తోందని, అందులో భాగంగా తెలంగాణలో అధ్యక్ష బాధ్యతల్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి అప్పగిస్తారని కథనాలు వచ్చాయి. ప్రస్తుత అధ్యక్షులు బండి సంజయ్‌కు, ఇతర పార్టీల నుంచి చేరిన కీలక నేతలు ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటివారికి మధ్య పొసగకపోవడం కారణంగా తలెత్తిన వర్గపోరు సమస్యను పరిష్కరించేందుకు పాత – కొత్త నేతలకు ఆమోదయోగ్యంగా ఉండే కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగిస్తున్నారని విశ్లేషణలు వచ్చాయి. కొద్ది రోజుల క్రితం అసంతృప్త నేతలు ఈటల, రాజగోపాల్ రెడ్డిని బుజ్జగించే సమయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని హుటాహుటిన ఢిల్లీకి పిలిపించి చర్చించడం కూడా ఈ ఊహాగానాలకు బలం చేకూర్చింది. బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుని, ఈటల రాజేందర్‌కు ప్రచార కమిటీ సారథిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తారని కూడా చర్చ జరిగింది. వీటి గురించి కిషన్ రెడ్డిని ప్రశ్నించగా.. తనను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తున్నారంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని అన్నారు.

# సీఎం దృష్టికి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం..

(మొదటి పేజీ తరువాయి)



ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తూ ప్రభుత్వ అక్రిడేషన్ పొంది ఉన్న నగర, రాష్ట్రస్థాయి జర్నలిస్టులు, గతంలో ఎలాంటి సొసైటీల్లో సభ్యత్వం లేనివారు సభ్యులుగా డెక్కన్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఏర్పాటైందని పేర్కొన్నారు. చాలీచాలనీ వేతనాలతో జర్నలిస్టులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఉద్యోగరీత్యా ఇతర జిల్లాలు, ప్రాంతాల నుంచి హైదరాబాద్ వచ్చి పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంటి అద్దె భారం గుదిబండగా మారిందన్నారు. జర్నలిస్టుల పరిస్థితులను పరిగణలోకి తీసుకుని డెక్కన్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలోని సభ్యులకు ఇంటి స్థలాన్ని కేటాయించాలని వారు ఆ వినతిపత్రంలో కోరారు.

# సింగారం తాటిపర్తి కుర్మిద్ద నంది వనపర్తి రక్షిత కౌలు దారులకు అనుకూలంగా స్టే రావడం హర్షణీయం



ఇబ్రహింపట్నం జూన్ తేది 28 ప్రజాపాలన ప్రతినిధి: సింగారం తాటి పర్తి కుర్మిద్ద నంది వనపర్తి గ్రామాల రక్షిత కౌలు దారులు స్వాతంత్ర్యం రాకముందు నుంచి భూములను నమ్ముకుని జీవిస్తున్నారు. ఈ భూములను కాపాడిన రైతులకు 1950లో రక్షిత కౌదారు చట్ట ప్రకారంగా 37 ఏ.టె నెంటూ సర్టిఫికెట్ ఇచ్చి. 38 ఈ సర్టిఫికెట్ కుట్ర పూరితంగానే ఇవ్వలేదు .మరి కొంతమందిని రైతులను రక్షిత కౌలుదారులుగా గుర్తించినారు. 1953లో రైతులను మోసం చేసి ఓంకారేశ్వర దేవాలయం పేరు రాసి అప్పటినుండి రైతుల దగ్గర శీస్తులు వసులు చేసి రైతులను నిలువెల్ల ముంచినారు . అనంతర కాలంలో ఈ భూములను వేలం పాటల ద్వారా ధనవంతులకు కట్టబెట్టడానికి అనేకసార్లు ప్రయత్నాలు చేసినారు ఈ ప్రయత్నాలను రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం రైతులు ఎర్రజెండా నాయకత్వంలో అడ్డుకొని రైతుల అండగా నిలబడ్డం . రైతులకు ఈ భూములు తప్ప మరో భూములు లేవు కాబట్టి రైతులు శక్తినంత దారపోసి రెక్కలు మొక్కలు చేసుకొని భూములను అభివృద్ధి చేసి బావులు తవ్వి మోటలు కొట్టి పంటలు పండించినారు అనంతరం బోర్లు వేసి రైతుల పేర్ల కరెంటు సాంక్షన్ చేసుకొని పంటలు పండిస్తు జీవనం కొనసాగిస్తున్నారు . ఇట్టి భూముల పైన బ్యాంకు లో పంట రుణాలు తీసుకోవడం జరిగింది భారీ వర్షాలకు వడగండ్లకు దెబ్బతిన్న పంటలకు అనేక సార్లు ప్రభుత్వ నష్టపరిహారం కూడా చెల్లించింది. ఇన్ని ఆధారాలున్నా రైతులకు హక్కులు కల్పించి పట్టాలు చేయాలని తెలంగాణ రైతు సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఎర్రజెండా నాయకత్వంలో ప్రజా ప్రతినిధులకు అధికారులకు మెమొరండాలు ఇవ్వడం జరిగింది ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నాలు నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తు చేయడం జరిగింది. మండల కేంద్రంలో నిరాహార దీక్షలు చేసినాము. సింగారం నుండి రైతులతో పాదయాత్ర తాసిల్దార్ కార్యాలయం ఆఫీస్ వరకు చేసి పెద్ద ఎత్తున నిరసన తెలియ జేసినాము. అధికారులు స్పందించి ఈ భూములను విజిట్ చేయడం జరిగింది. కార్యక్రమాలు కొనసాగిస్తున్న సందర్భంగా నే నక్క మీద తాటి కాయ పడ్డట్టు TSiiC వారు ఎండోమెంట్ వారు కుమ్మక్కై రైతులకు ఎలాంటి సంబంధం లేకుండా ఈభూమిలో రైతులే లేరని ఈభూమి ఎండోమెంట్ భూమీ అని TSIIC కి ఫార్మిషన్ ఇవ్వాలని హైకోర్టుకు వెళ్లడంతో హైకోర్టు ఫార్మసీటికీ తీసుకోవచ్చని 2013 చట్ట ప్రకారంగా డబ్బులు ఎండోమెంటు డిపార్టు మెంటుకు ఫిక్స్ డిపాజిట్ చేయాలనీ పర్మిషన్ ఇవ్వడం జరిగింది .ఇది చాలా దురదృష్టకరమైనది రైతులకు ఈది చీకటి రోజుగా భావిస్తున్నాము రైతుల దగ్గర అన్నిరకాల ఆధారాలు వున్నాయి తర తరాలుగా సాగుచేసుకొని జీవిస్తున్నారు. ఇన్నివున్నా ప్రభుత్వం రైతులను నిలువెల్లుణ మోసం చేసింది. దీన్ని నవాలు చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల దగ్గర వున్నా ఆధారాలతో .అడ్వకేట్స్ అర్జున్ కుమార్ మల్లేష్ గార్లు రైతుల తో పాలు మార్లు మీటింగ్ పెట్టి హైకోర్టులో అప్పిలు చేయడంతో రైతులు ధార బుచ్చమ్మ భావయ్య .ధార జీవన జ్యోతి భావయ్య పేర్ల మీద SNO:-176.177లో 21.33 ఎకరాల గుంటల భూమికి పక్షాన స్టే వారం రోజుల కింద వచ్చింది. ఆడర్ కాపీ నిన్న వచ్చింది. వాస్తవ దృక్పథం ముందు చూపుతో నీతి నిజయితీగా రైతుల పక్కన తెలంగాణ రైతు సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పోరాటం చేసి కోర్టులో మొట్టమొదటి గా రైతుల తరపున ఆడర్ రావడం ఇది తెలంగాణ రైతు సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల రైతుల విజయం ప్రతి రైతు తో కోర్టులో కేసు వేసి న్యాయం జరిగేదాకా తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ముందు ఉండి పోరాటం చేసి రక్షిత కౌలు దారుల పక్షాన నిలబడి పోరాటం చేస్తాం బి మధుసూదన్ రెడ్డి తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి పి అంజయ్య తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుల భూ సాధన కమిటీ నాయకులుజె రాములు ఎం జంగయ్య భూగ్గారాములు సురేష్ సంజీవ బి మల్లేష్.

## ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు తీసుకెళ్లాలి: కార్పొరేటర్ చేతన హరీష్



మేడిపల్లి, జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ బిజెపి కార్యకర్తలకు సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 9 సంవత్సరాల సేవా, సుపరి పాలన, గరీబ్ కళ్యాణ్ మహా జన్ సంపర్క్ అభిహాన్ భాగంలో హబ్సిగూడ డివిజన్ గాంధీ గిరిజన బస్తీలో శక్తి కేంద్రం ఇంచార్జ్ నాల్యకొండ సుమన్ రావు మరియు సహాయం ఇంచార్జ్ పర్తియ నాయక్ 230,231,232 బూత్ అధ్యక్షులు హేమంత్ ములే,రమేష్ నాయక్,రాజు నాయక్, మరియు బూత్ సభ్యులు కార్యకర్తలు అందరూ కలిసి ఇంటింటి ప్రచారంలో నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పథకాలు మరియు ప్రజలకు చేసిన సేవలు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు కార్పొరేటర్ వివరించారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపారు.

## ఐకెపి,విఓఏ,ల సమస్యలు పరిష్కరించాలి

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్**




ఆసిఫాబాద్ జిల్లా జూన్ 28 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఐకెపి, విఓఏ,ల సమస్యలు పరిష్కరించాలని, జిల్లా పర్యటనకు వస్తున్న సీఎం కేసీఆర్ ను అడ్డుకుంటామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జాదవ్ రాజేందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ ఐకెపి విఓఏ లు 46 రోజులపాటు సమ్మె చేసిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి మీ సమస్యలు పరిష్కరిస్తామని, సమ్మె విరమించండి అని అన్నారు. నేటికీ నెల రోజులైనా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనం రూ 26వేలు, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, ఐడి కార్డ్స్, అర్హులైన ఈఓఏ లను, సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, తదితర సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి, ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం జోక్యం చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 30న సీఎం కేసీఆర్ ఆసిఫాబాద్ జిల్లాకు పర్యటనలో భాగంగా, వివోఏ ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. పరిష్కారం చేయలేని ఎడల జరిగే బహిరంగ సభలో వివో ఏ లను కలుపుకొని ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి,వివోఏ,ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి, కోశాధికారి సునీత, బుద్దు, రమేష్,రమా,లు పాల్గొన్నారు.

## సైదాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి జన్మదిన వేడుకలు



సైదాపూర్ /ప్రజా పాలన జూన్ 28 : కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలోనీ కొత్త బస్టాండ్ ఆవరణలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో ఉంటూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని అన్నారు అనంతరం వారు మాజీ ప్రధాని పివి నరసింహారావు 102వ జయంతి సందర్భంగా ఆయన స్వగ్రామమైన వంగర కు తరలి వెళ్లిన మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య, వెన్నెంపెల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ సారాబుడ్ల రాజిరెడ్డి, దొంత సుధాకర్, వైస్ ఎంపీపీ మాజీ కొత్త మల్లారెడ్డి, మండల కొమురయ్య, సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు అనగోని శ్రీనివాస్, ఏర్రల శ్రీనివాస్, చల్లూరి రవీందర్, దాసరి సందీప్, తదితరు తరలి వెళ్లారు.

## హబ్సిగూడ రెడ్డి సంఘం అధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ



మేడిపల్లి, జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి):హబ్సిగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ప్రభుత్వ పాఠశాల)లో హబ్సిగూడ రెడ్డి సంఘం అధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో నెలకొన్న సమస్యలైన టీచర్ల కొరత, డైనింగ్ హాల్ , వాచ్మెన్ ,స్కావెంజర్ , ఫ్లోరింగ్, పెయింటింగ్, గ్రిల్స్ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. అందుకుగాను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, సుజాత రెడ్డి, హబ్సిగూడ రెడ్డి సంఘం అధ్యక్షులు గాయం శ్రీధర్ రెడ్డి , గౌరవ అధ్యక్షులు గూడూరు నరొత్తం రెడ్డి, జనరల్ సెక్రటరీ గడ్డం మధుసూదన్ రెడ్డి, కోశాధికారి గడ్డం సుధాకర్ రెడ్డి మరియు సభ్యులు నోముల ఇంద్రా రెడ్డి, బోయపల్లి శ్రీధర్ రెడ్డి, గూడూరు మహేందర్ రెడ్డి , అల్వ కిరణ్ కుమార్ రెడ్డి, కాటేపల్లి రవీందర్ రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, లక్ష్మీనారాయణ, మనోహర్ , ముత్యం రెడ్డి,సోమిరెడ్డి ,సంతోష్ రెడ్డి ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయం ఎదుట నాకు న్యాయం చేయండి: తుమ్మలపల్లి పుల్లయ్య వృద్ధుడు నిరాహార దీక్ష




మధిర జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట వృద్ధుడు నాకు న్యాయం చేయాలని ధర్నా చేయగా దానికి స్పందించి ఐపీఎస్ అవినాష్ కుమార్తనకు ఎవరు న్యాయం చేస్తారు అంటూ మధిర తాసిల్దార్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేస్తున్న తుమ్మలపల్లి పుల్లయ్యతమ సమస్యను పరిష్కరిస్తామని పోలీసు వారి హామీ మేరకు నిరాహార దీక్ష నిర్మించిన పుల్లయ్య, ఆకలితో ఉన్న పుల్లయ్యకు పోలీస్ స్టేషన్ నందు భోజన ఏర్పాటు చేసిన పోలీసు వారు స్పందించిన ఐపిఎస్ అవినాష్ కు పలువురు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన ఠాగూర్ విద్యాలయం



మధిర జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు స్థానిక ఠాగూర్ విద్యాలయానికి చెందిన మామిళ్ళపల్లి వర్ష గుంటుపల్లి సాయి సమీక్ష అంజుమ్ గాయత్రి రోహిత్ రెడ్డికి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు ఇచ్చి సత్కరించారు కార్యక్రమంలో ఠాగూర్ విద్యాలయం నిర్వాహకులు యన్నం మధుసూదన్ రెడ్డి జ్యోతిర్మయి అభినందించారు.

## మడిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏక రూప దుస్తులు పంపిణీ




మధిరరూరల్ జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి మండల ప్రాథమిక పాఠశాల మడుపల్లి హెచ్ డబ్ల్యు నందు విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ ఏడవ వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి కిరణ్ కుమార్ పాఠ శాల ప్రధానో పాధ్యాయురాలు గరికపాటి సుజాత చేతుల మీదుగా విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ అంద చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆర్గనైజర్ ఎం కిరణ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఉచిత పాఠ్య పుస్తకాలు ఉచిత యూనిఫాం ఇవ్వడం ఆనందకరములి అలాగే త్వరలో విద్యార్థులకు నోట్స మరియు బ్యాగులు అందజేస్తామని హామీ ఇచ్చారు. సీనియర్ ఉపాధ్యాయులు ఎల్ అప్పారావు మాట్లాడుతూ విద్యకు ప్రోత్సహం అందిస్తున్న ప్రభుత్వం అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద వాలంటీర్ వి. అశోక్ కుమార్ వారి ద్వారా దాతల సహకారంతో విద్యార్థులకు నోటు బుక్స్ అందించడం జరిగింది. అంగన్వాడి సిబ్బంది, ఎండిఎం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీపీ శ్రీనివాస్ జి నీ సన్మానించిన నాయకులు



సైదాపూర్/ ప్రజా పాలన: జూన్ 28: కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన ఆరెకుల కుల సంక్షేమ సంఘం నాయకులు ఏసీపి శ్రీనివాస్ జి ని హనుమకొండలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఏసిపికి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. గతంలో సీఐగా జమ్మికుంట తో పాటు హుస్నాబాద్ ఎల్కతుర్తి లో సీఐగా పని చేసి ప్రజల మన్ననలు మంచి పోలీస్ ఆఫీసర్గా గుర్తింపు తెచ్చుకున్న పొంది శ్రీనివాసుకు ఏసీపీగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులు కల్పించడంతో సీఐగా ఉన్న శ్రీనివాస్ జీ ఏసీపి గా పదోన్నతి రావడం పట్ల ఆరెకుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వర్నె మోహన్ రావు ,ఆరెకుల సంఘ ఉపాధ్యక్షులు వరికల శ్రీనివాస్ ,దూమాల శ్రీధర్, పాల్గొన్నారు.

## 7కోట్ల 92లక్షల రూ. అభివృద్ధి పనులలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 28 ప్రజాపాలన ప్రతినిధి : ఆధిబట్ల మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో 7.92 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనుల కు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు నిర్వహించారు.అనంతరం కొంగరకలాన్ లోని సర్వే నంబర్ 300లో 3.5ఎకరాల భూమిని క్రీడా ప్రాంగణం కొరకు ఎమ్మెల్యే స్థల పరిశీలన చేశారుఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్, వైస్ చైర్మన్ కోరే కలమ్మ జంగయ్య, కౌన్సిలర్స్ వనం శ్రీనివాస్, బి ఆర్ ఎస్ నాయకులు నర్సగళ్ళ ప్రవీణ్, యువజన విభాగ అధ్యక్షులు జర్కోని రాజు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


## భరత్ విద్యా సంస్థలలో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు



మధిర రూరల్ జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు భరత్ విద్యా సంస్థల అధినేతలు శీలం విద్యాలత,వెంకటరెడ్డి సూచనలు మేరకు బుధవారం భరత్ కిడ్స్ అండ్ టెక్నాలజీ స్కూల్ నందు బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ కృష్ణారెడ్డి,రమ్యారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేడుకలలో పాఠశాలలో చదువుతున్న ముస్లిం విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు తినిపించి బక్రీద్ వేడుకలు నిర్వహించారు. అనంతరం పాఠశాలలో హిందీ ఉపాధ్యాయునిగా పని చేస్తున్న షేక్ అజీమ్ విద్యార్థినీ విద్యార్థులకు బక్రీద్ పర్వదిన ప్రత్యేకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,డీన్ రవీందర్ రెడ్డి,ఉమా,స్రవంతి, నాగరాజు, గణేష్,త్రివేణి,లక్ష్మీ,శిల్ప, రాజేశ్వరి,లావణ్య, గాయత్రి, ప్రశాంతి, పద్మ,సీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## "ఆదిపురుష్" హిందీ వెర్షన్ హిట్.?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా కృతి సనన్ హీరోయిన్ గా దర్శకుడు ఓంరౌత్ తెరకెక్కించిన లేటెస్ట్ భారీ పాన్ ఇండియా సినిమా "ఆదిపురుష్" కోసం అందరికీ తెలిసిందే. మరి రామాయణం ప్రేరణగా తీసిన ఈ చిత్రం రిలీజ్ అయ్యాక పలు కాంట్రవర్సీ లను ఎదుర్కోక తప్పలేదు. ఇక ఈ భారీ చిత్రం అయితే భారీ ఓపెనింగ్స్ ని వరల్డ్ వైడ్ గా అనుకుంది కానీ అనుకున్న రేంజ్ వసూళ్లు అయితే ఈ చిత్రానికి కొనసాగలేదు. అయితే ఈ చిత్రానికి వరల్డ్ వైడ్ భారీ బిజినెస్ జరిగింది. కానీ హిందీలో అయితే ఈ సినిమా హిందీ వెర్షన్ లో మాత్రం హిట్ అయ్యినట్టుగానే టాక్ మొదలైంది. హిందీలో ఈ చిత్రం టి సిరీస్ వారి సొంతం రిలీజ్ అయినప్పటికీ హిందీ వసూళ్లతో అయితే అలా సరిపోయిందని అంటున్నారు. దీనితో నార్త్ వసూళ్లతో ఆదిపురుష్ చిత్రం హిట్ అనే టాక్ ఇప్పుడు నడుస్తుంది. అయితే ఓవరాల్ గా మాత్రం ఈ చిత్రం అనుకున్న రేంజ్ పెర్ఫామెన్స్ ని బాక్సాఫీస్ దగ్గర చెయ్యలేదనే చెప్పాలి.




## ఆ స్టార్ హీరోయిన్ ఇంత గ్యాప్ ఎందుకు తీసుకున్నట్లు?



అనీల్ కపూర్ వారసురాలిగా ఎంట్రీ ఇచ్చిన సోనమ్ కపూర్ అనతి కాలంలో స్టార్ హీరోయిన్ల లీగ్ లో చేరింది. వైవిధ్యమైన పాత్రలతో పాటు నాయికా ప్రాధాన్యత గల చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరించింది. సోనమ్ పెర్ఫార్మెన్స్ తోనే వేగంగా లేడీ ఓరియేంటెడ్ సినిమాల్లో అవకాశాలు అందుకోగల్గింది. సాధారణంగా ఉమెన్ సెంట్రిక్ చిత్రాలకు రీచ్ అవ్వాలంటే? నటిగా స్టార్ డమ్ పీక్స్ లో ఉంటే తప్ప పనవ్వదు. కానీ సోనమ్ ఆ రేంజ్ కి రీచ్ కాకుండానే కేవలం ప్రతిభతోనే ఆ తరహా పాత్రలు అందుకున్న ఏకైక నటిగా చెప్పొచ్చు. అయితే పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చేసింది. ఆ వెంటనే గర్భం దాల్చడంతో కొన్నాళ్ల పాటు వెండి తె రపై సోనమ్ మెరుపులే కరువయ్యాయి. ఆమె సినిమాలు చేసి నాలుగేళ్లు అవుతుందంటే? నమ్ముతారా? అవును! సోనమ్ కపూర్ నటించిన సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చి నాలుగేళ్లు అవుతుంది. మధ్యలో కరోరా కారణంగా రెండేళ్లు తీసేసినా సోనమ్ కుటుంబ జీవితం కోసం రెండేళ్లు కేటాయించినట్లు తెలుస్తోంది. ఆమె చివరిగా 'ది జోయ్ ఫ్యాక్టరీ'లో నటించింది. ఆ తర్వాత 'ఏకెవర్సెస్ ఏకె' లో గెస్ట్ అప్పిరియన్స్ ఇచ్చింది. ఆ తర్వాత సోనమ్ బాలీవుడ్ లోనే పత్తా లేకుండా పోయింది. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో పరిమితం ఫోటోలతో టచ్ లో ఉండటం తప్ప ఇక్కడా మరీ అంత యాక్టివ్ గా లేదు. అయితే రావడం ఆలస్యమైనా బలమైన కంటెంట్ ఉన్న సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ బ్యూటీ 'బ్లైండ్ ' అనే ఓ సినిమా చేస్తుంది. జియో అనే ఓ అంధురాలి పోలీస్ పాత్రలో నటిస్తుంది. షోమ్ ముఖీజా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. ఇదొక క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్నట్లు తెలుస్తుంది. స్కాట్ లాండ్ లో తప్పిపోయిన చాలా మంది మహిళలకు సంబంధించిన కేసులో సాయం చేస్తానంటూ సోనమ్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుం టుంది. సినిమా సమాజానికి చక్కని సందేశాన్ని ఇస్తుందని యూనిట్ ధీమా వ్యక్తం చేస్తుంది. కంటెంట్ పరంగా సినిమా హైలైట్ అవుతుంది. దీంతో సినిమాపై అంచనాలు భారీగా ఏర్పడుతున్నాయి. కంటెంట్ ఎంపికలో సోనమ్ ప్రత్యేకత వేరు. కమర్షియల్ సినిమాలకంటే నటనకు..పాత్రకి గుర్తింపు వచ్చేలా జాగ్రత్త పడుతుంది. ఈ క్వాలిటీనే సోనమ్ ని మిగతా భామల నుంచి వేరు చేస్తుంది.

## "బ్రో" టీజర్ కి డబ్బింగ్ పూర్తి చేసిన పవన్!



ఆంధ్రప్రదేశ్ లో తన రాజకీయ యాత్ర వారాహి విజయ యాత్రలో బిజీగా ఉన్నారు పవన్ కళ్యాణ్. అయితే యంగ్ హీరో సుప్రీం సాయి ధరమ్ తేజ్ తో పవన్ కళ్యాణ్ బ్రో చిత్రం చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ చిత్రం టీజర్ త్వరలో రిలీజ్ కానుంది. టీజర్ కోసం పవన్ డబ్బింగ్ ఫార్మాలిటీలను పూర్తి చేయడానికి భీమవరం వరకు ప్రయాణించారు. డబ్బింగ్ కార్యక్రమాలు పూర్తి కాగా, టీజర్ విడుదలకు దగ్గర్లోనే ఉంది. త్వరలో టీజర్ కి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. పవన్ కళ్యాణ్, సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నారు. బ్రో అనేది తమిళ చిత్రం వినోదయ సీతం యొక్క అధికారిక రీమేక్. ఈ చిత్రానికి సముద్ర ఖని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం జూలై 28, 2023న భారీ విడుదలకు సిద్ధమవుతోంది. జీ స్టూడియోస్ మరియు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లపై %ు+% విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రియా ప్రకాష్ వారియర్, కేతిక శర్మ, బ్రహ్మానందం, రోహిణి మొల్లేటి, సుబ్బరాజు, తనికెళ్ల భరణి, రాజా చెంబోలు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## నాగశౌర్య రియల్ లైఫ్ లో రంగబలే!

యంగ్ హీరో నాగశౌర్యకి సరైన సక్సెస్ పడి చాలా కాలమవుతోంది. 'ఛలో' తర్వాత చాలా సినిమాలు చేసాడు. కానీ వాటి సక్సెస్ సౌండ్ అంతగా వినిపించలేదు. యావరేజ్ విజయాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కానీ రేసులో కొనసాగలంటే ఈ సక్సెస్ సరిపోదు. బాక్సాఫీస్ ని షేక్ చేసే హిట్ కావాలి. అలాంటి విజయం కోసం యంగ్ హీరో తపిస్తున్నాడు. ప్రస్తుతం రెండు..మూడు సినిమాలు చేస్తున్నాడు. వాటిలో ఒకటి 'రంగబలి'. పవన్ బాసిరెడ్డి దర్శకత్వం వహిస్తోన్న సినిమా త్వరలో రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అవుతోంది. ఈ సినిమా ప్రమోషన్ లో భాగంగా నాగశౌర్య సినిమా కంటెంట్ ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. వ్యక్తిగతంగా



సినిమాలో పాత్ర తనకెంతో దగ్గరగా ఉంటుందన్నాడు. ఇక ఈ సినిమాలో లైన్ చూస్తే బయట ఊరిలో బానిసలా బ్రతికినా..సొంతూరిలో సింహంలా బ్రతకాలి అన్నది కాన్సెప్ట్ . అలా భావించే ఓ కుర్రాడి చుట్టూ తిరిగే కథ. ఆ కథలో కుర్రాడు నాగశౌర్య. అంటే నాగశౌర్య వ్యక్తిగతంగా ఎలా ఫీలవుతాడు? అన్నది ఈసినిమా ద్వారా కొద్దోగొప్పో తెలిసే అవకాశం ఉంది. ప్రతీ మనిషి పేరు మీద సొంత ఇల్లు ఉండకపోవచ్చు. సొంత పొలం ఉండకపోవచ్చు. కానీ సొంతూరైతే ఉంటుందిగా.

ఇలా కొన్ని అంశాల్ని బేస్ చేసుకుని చిత్రాన్ని..అందులో పాత్రల్ని సృష్టించారు. అలాంటి ఓ పాత్ర యాదృశ్చికంగా నాగశౌర్య రియల్ లైఫ్ కి దగ్గరైంది. మరి ఈ కథని..ఆ పాత్రని దర్శకుడు ఎలా ఎగ్జిక్యూట్ చేసాడో చూడాలి. ఇందులో నాగశౌర్యకి జోడీగా యుక్తి తరేజా నటించింది. జోడీ బాగుంటుందని శౌర్య అంటున్నాడు. అలాగే సినిమాలో ఎంతో అందంగా హీరోయిన్ కనిపిస్తుందని అంటున్నారు. సినిమాపై యూనిట్ కాన్ఫిడెంట్ గా ఉంది. హిట్ ఇచ్చి యంగ్ హీరో కెరీర్ ని పట్టాలెక్కించాలని టీమ్ భావిస్తోంది. అలాగే నాగశౌర్య 'నారీ నారీ నడుమ మురారీ'..'పోలీస్ వారి హెచ్చరిక' సినిమాలు చేస్తున్నాడు. అవి సెట్స్ లో ఉన్నాయి.

## వరుణ్ తేజ్ "గాంఢీవధారి అర్జున" షూటింగ్ పూర్తి!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో తెరకెక్కుతున్న హై ఆక్టేన్ యాక్షన్ డ్రామా గాంఢీవధారి అర్జున. ఈ చిత్రంలో ఏజెంట్ ఫేమ్ సాక్షి వైద్య హీరోయిన్ గా నటిస్తుంది. మొత్తం షూటింగ్ పూర్తయినట్లు మేకర్స్ ప్రకటించడంతో ఈరోజు సినిమా మరోసారి వార్తల్లో నిలిచింది. ముందుగా ప్రకటించినట్లుగా, ఈ చిత్రం ఆగష్టు 25, 2023 న విడుదల కానుంది. అదే విషయాన్ని ప్రకటించడానికి ఒక అద్భుతమైన పోస్టర్ ను విడుదల చేసారు మేకర్స్. ఈ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో పలువురు ప్రముఖ నటీనటులు కీలక తారాగణం మరియు సిబ్బందిని కలిగి ఉన్నారు. మిక్కీ %జీ% మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని బివిఎస్ఎన్ ప్రసాద్ భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## కీరవాణి తనయుడి కోసం మెగా సపోర్ట్

మెగాస్టార్ చిరంజీవి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం ఆయన గొప్ప లక్షణం. ఆయన్ను చూసే ఎంతో మంది స్ఫూర్తి చెంది సినిమా ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టారు. అలాగే చిరు కూడా ఎంతో మంది నటీనటులను టెక్నీషియన్స్ ను ప్రోత్సహిస్తూనే ఉంటారు. అప్ కమింగ్ హీరోస్ డైరెక్టర్స్ చేసే కొత్త సినిమాలకు విషెస్ తెలుపుతూ వారి ప్రమోషన్ ఈవెంట్లకు హాజరై వారిలో ఉత్సాహాన్ని నింపుతారు. తాజాగా భాగ్ సాలే టీమ్ కు మెగాస్టార్ చిరంజీవి బెస్ట్ విషెస్ తెలిపారు. శ్రీసింహా కోడూరి హీరోగా నటించిన కొత్త సినిమానే భాగ్ సాలే. నేహా సోలంకి హీరోయిన్ గా నటించింది. జూలై 7న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భం




గా మెగాస్టార్ చిరంజీవి... సినిమా ట్రైలర్ చూసి బాగుందని ప్రశంసించారు. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ .. భాగ్ సాలే సినిమా ట్రైలర్ బాగుంది. శ్రీసింహా తనకంటూ ఓ ప్రత్యేక ఇమేజ్ ఏర్పర్చుకుంటున్నాడు. కామెడీ మాస్ ఎంటర్ టైనింగ్ తో పాటు క్రైమ్ నేపథ్యం సినిమాలు చేస్తూ గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. శ్రీసింహా.. కీరవాణి గారి అబ్బాయి అని అతను హీరోగా పేరు తెచ్చుకునే వరకు నాకు తెలియదు. వారసుడిగా కాకుండా తను స్వతహాగా ఎదగాలని ప్రయత్నిస్తు న్నాడు. కీరవాణి గారికి పేరు తెచ్చేంతగా గుర్తింపు సంపాదిం చుకోవాలని కోరుకుంటున్నాను. అలాగే కాలభైరవ అంటే చరణ్ కు చాలా ఇష్టం. ఇకపైనా కూడా వీరు మంచి అవకాశాలతో తమ ప్రతిభను చాటుకోవాలి. దర్శకుడు ప్రణీత్ బ్రహ్మాండంగా ఈ సినిమాను రూపొందించారు. అలాగే నిర్మాత అర్జున్ దాస్యన్ మంచి ప్రయత్నం చేశారు. ఈ సినిమా జూలై 7న విడుదలవుతోంది. సినిమా సూపర్ హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు. భాగ్ సాలే సినిమా విషయానికొస్తే.. ఈ చిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై బిగ్ బెన్ సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్ తో అర్జున్ దాస్యన్ యష్ రంగినేని కల్యాణ్ సింగన మల సంయుక్తంగా నిర్మించారు. సోలంకి కథానాయిక. ప్రణీత్ బ్రాహ్మాండపల్లి దర్శకత్వంలో క్రైమ్ కామెడీ గా ఈ సినిమా రూపొందింది.

జై భీమ్
బహుజనులు అంటే ఎవరు?
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ SC,ST,BC,OC కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే
ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం సాధించడమే
ఆలోచించండి!
➤2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO ) వారు కులాల జనాభా నిష్పతి
➤BC 41%,SC 20%, ST 9%, OC 30%
➤ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%,ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది
50% రిప్రజెంటేషన్
మహిళలకు 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్స్) కల్పించడమే మా ధ్యేయం
బీసీలను సీఎం చెయ్యాలి
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ చెప్పిన మాస్టర్ కీ ని సాధించడమే మా నినాదం
అధిక జనాభా ఉన్న BCని CM చేయాలనేది లక్ష్యం
5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి MLA గా MLC గా ఉండాలని సమర్ధిస్తుంది
మనం గెలవాలంటే MAM ను ఆచరించాలి
MAM అంటే
M : ఆశయా లకు, నీకు ,మద్దతు ఇచ్చే వాళ్ళని మెంబర్స్ గా చేసుకోవాలి, నిన్ను ఇష్టపడే వాళ్ళని నాయకుడిగా నామినేట్ చేయాలి
A : నిన్ను నీ కమిటీలను కాపాడటానికి అడ్వకేట్స్ కమిటీని పెట్టాలి
M : నిన్ను ప్రపంచానికి పరిచయం చేసి నాయకుడుగా గెలిపించడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మీ చేతిలో ఉండాలి
కుల రహిత సమాజం
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోరుకున్న కులరహిత సమాజం కోరకు కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు మరియు కులం వద్దు అనేవారికి సమతా కులం అని నమోదు చేయటానికి మద్ధతు.
శివ భాగ్య రావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989